# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 4 డిసెంబర్ 2025 | 16 పేజీలు







2లో

## పవన్ కళ్యాణ్ మీకిది తగునా..?

భేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి : రాష్ట్ర మంత్రి



గంటల వ్యవధిలో మొత్తం సినిమా

తావీజ్ మహిమా...?

# అహో సూపర్ పోలీస్


## చేజింగ్, విచారణ, రిమాండ్


### రిమాండ్ రిపోర్ట్‌లో అంతు చిక్కని విషయాలు

2లో

సూపర్ కాప్... పేరు వినగానే గతంలో ఒక సూపర్ హిట్టు సినిమాలో పోలీస్ క్యారెక్టర్ వేసిన నటి గుర్తుకు వస్తుం దేమో. కానీ నిజ జీవితంలో అలా జరిగే అవకాశం ఉండదు అని జనాలు అనుకునే వారు. అయితే నవ్విన నాప చేనే పండుతుంది అనే చందాన జిల్లా కమిషనరేట్ పరిధిలో సరికొత్త సూపర్ కాప్ ఉద్భవించిన ఘటన సంచలనం సృష్టి స్తుంది. గంటల వ్యవధిలో నిందితుడిని పట్టుకో వడం, ఠాణాకు తరలించడం, నిందితుడు అని వారు అంటున్న యువకుడితో నేరాన్ని ఒప్పించడం జరిగిందనీ రిమాండ్ రిపోర్ట్‌లో రాయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. విచి త్రమేమంటంటే కొద్ది గంటల వ్యవధిలో చేజింగ్, ప్రథమ చికిత్స,తమదైన పద్ధతిలో సాగిన విచారణ పూర్తిగా జరగడంతో పాటు రిమాండ్ చేయడం గమనార్హం.

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త





3లో

### దివ్యాంగులకు

# అండగా ఉంటాం..

ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహిస్తాం

ఐదు శాతం ఇందిరమ్మ ఇళ్ళను కేటాయిస్తాం

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని,వారు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా సహాయ సహకారాలు అందిస్తామని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులు, వయో వృద్ధుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం శాతవాహన యూనివర్సిటీ సమీపంలో ఉన్న ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు.

### చత్తీస్‌ఘడ్, బీజాపూర్ అడవుల్లో

# భారీ ఎన్‌కౌంటర్..

12మంది మావోయిస్టులు, ముగ్గురు జవాన్ల మృతి..

ఆయుదాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం..



2లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఒక పక్క లొంగుపాట్లు.. మరోక పక్క దండకారణ్యంలో గాలింపు చర్యలు.. ఎన్‌కౌంటర్లతో దండకారణ్యం నిత్యం ఎక్కడో ఒక చోట పచ్చుటి చెట్ల ఆకులపై నెత్తుటి దారలు కారుతునే ఉన్నాయి.

# సిండి కేటుగాళ్లు



సిండికేట్‌గా మారిన వైన్స్ షాప్ వ్యాపారులు

ఎమ్మార్పీ ధరలకంటే అధికంగా విక్రయాలు

మద్యం ప్రియులపై అదనపు భారం

కేవలం బెల్ట్ షాపులకే అధిక ధరలకు విక్రయాలు

అధిక ధరలకు మద్యం విక్రయిస్తే చర్యలు అంటున్న ఎక్సైజ్ అధికారులు

2లో

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: ఎన్నికలు వచ్చిందంటే చాలు,ఏదో విధంగా డబ్బు కూడాబెట్టుకోవాలని ఆలోచన ప్రతి ఒక్కరులో కలుగుతుంది. అందులో భాగంగానే మద్యం వ్యాపారులు సైతం ఒక అడుగు ముందుకు వేశారు. కొత్తగా మద్యం దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులు ఈ ఎన్నికల్లో డబ్బులు దండుకోవాలని ఆలోచనతో ఎమ్మార్పీ రేట్ల కంటే అధిక ధరలకు విక్రయించేందుకు పూనుకున్నారు. కోనరావుపేట మండలంలో మూడు వైన్ షాపులు సిండికేట్ గా మారి, మద్యం ప్రియులపై అదనపు భారం పేసేందుకు సిద్ధమయ్యారు.

# మద్యం దందా.!

సిండికేట్‌గా మారిన వైన్స్ షాప్ వ్యాపారులు

ఎమ్మార్పీ ధరలకంటే అధికంగా విక్రయాలు

మద్యం ప్రియుల పై అదనపు భారం

కేవలం బెల్ట్ షాపులకే అధిక ధరలకు విక్రయాలు

అధిక ధరలకు మద్యం విక్రయిస్తే చర్యలు అంటున్న ఎక్సైజ్ అధికారులు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** ఎన్నికలు వచ్చిందంటే చాలు,ఏదో విధంగా డబ్బు కూడాబెట్టుకోవాలని ఆలోచన ప్రతి ఒక్కరులో కలుగుతుంది. అందులో భాగంగానే మద్యం వ్యాపారులు సైతం ఒక అడుగు ముందుకు వేశారు. కొత్తగా మద్యం దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులు ఈ ఎన్నికల్లో డబ్బులు దండుకోవాలని ఆలోచనతో ఎమ్మార్పీ రేట్ల కంటే అధిక ధరలకు విక్రయించేందుకు పూనుకున్నారు. కోనరావుపేట మండలంలో మూడు వైన్ షాపులు సిండికేట్ గా మారి, మద్యం ప్రియులపై అదనపు భారం పేసేందుకు సిద్ధమయ్యారు. మండలంలో ఉన్న బెల్ట్ షాపు నిర్వాహకులకు ఎంఆర్పి రేటు కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ కొంతమంది బెల్ట్ షాపుల లో గుట్టు చప్పుడు కాకుండా మద్యం విక్రయిస్తున్నారు. మద్యం తీసుకునేందుకు వైన్ షాప్ లోకి వెళ్ళగా ఎమ్మార్పీ రేట్ కంటే మద్యం విక్రయించడంతో ఒక్కసారిగా బెల్ట్ షాప్ నిర్వాహకులు అవక్కయ్యారు. ఇలా ఎందుకు విక్రయిస్తున్నారని వ్యాపారులను ప్రశ్నించగా తామంతా సిండికేట్ గా మారామని, వచ్చిన డబ్బులతో అధికారులకు మామూలు ముట్ట చెప్పాలని, అందుకే ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువగా అమ్ముతున్నామని చెబుతున్నారని బెల్ట్ షాప్ నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో



దాదాపుగా 10 నుంచి 15 బెల్ట్ షాపులు ఉండగా, ఎన్నికలవేళ నిర్వాహకులు మద్యం విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. వారి జీవనోపాధికి గండి కొట్టేలా మద్యం వ్యాపారులు అధిక ధరలు మద్యం విక్రయిస్తామనడంతో బెల్ట్ షాప్ నిర్వాహకులు లబోదిబోమంటున్నారు. గతంలోనే బెల్టు షాపుల్లోనే ఎమ్మార్పీ రేటకంటే అధికంగా మద్యం విక్రయిస్తుండగ, వైన్ షాపులోనే ఎమ్మార్పీ రేటు కంటే బెల్ట్ షాపు వాళ్లకు అధికంగా అమ్మితే వారు మద్యం ప్రియులకు ఎలా అమ్ముకోవాలని వాపోతున్నారు. వైన్ షాపులో నైంటి ఎం ఎల్ కు ఎమ్మార్పీ ధర కంటే రూ.5 లు, క్వాటర్ పైన రూ. 10 లు, హాఫ్ పైన రూ. 20లు, ఫుల్ బాటిల్ల పైన రూ. 40 లు అధికంగా అమ్ముతున్నారని బెల్ట్ షాప్ నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తమ జీవనోపాధికి గండి కొట్టకుండా ఎమ్మార్పీ ధరలకే వైన్ షాప్ నిర్వాహకులు మధ్యమ అమ్మాలని వారు కోరుతున్నారు. అధిక ధరలకు మద్యం విక్రయిస్తే చర్యలు శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ ఎల్లారెడ్డిపే నిబంధనకు విరుద్ధంగా వైన్ షాపుల్లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవు. వైన్ షాపులు సిండికేట్ గా మారి,అధిక ధరలకు విక్రయిస్తున్న విషయం తమ దృష్టికి రాలేదని, కేవలం ఎమ్మార్పీ రేట్లకే విక్రయించాలి. అదేవిధంగా 18 సంవత్సరాల లోపు పిల్లలకు మద్యం అమ్మ రాదు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి గ్రామాల్లో మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం.

# అహో సూపర్ పోలీస్

గంటల వ్యవధిలో మొత్తం సినిమా

చేజింగ్,విచారణ,రిమాండ్ రిమాండ్ రిపోర్ట్‌లో అంతుచిక్కని విషయాలు.. తావీజ్ మహిమా...?

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** సూపర్ కాప్... పేరు వినగానే గతంలో ఒక సూపర్ హిట్టు సినిమాలో పోలీస్ క్యారెక్టర్ వేసిన నటి గుర్తుకువస్తుందేమో. కానీ నిజ జీవితంలో అలా జరిగే అవకాశం ఉండదు అని జనాలు అనుకునే వారు. అయితే నవ్విన నాప చేనే పండుతుంది అనే చందాన జిల్లా కమిష నరేట్ పరిధిలో సరికొత్త సూపర్ కాప్ ఉద్భవించిన ఘటన సంచలనం సృష్టి స్తుంది. గంటల వ్యవధిలో నిందితుడిని పట్టుకోవడం, ఠాణాకు తరలిం చ డం, నిందితుడు అని వారు అంటున్న యువకుడితో నేరాన్ని ఒప్పించడం జ రిగిందనీ రిమాండ్ రిపోర్ట్‌లో రాయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. విచి త్రమెంటంటే కొద్ది గంటల వ్యవధిలో చేజింగ్, ప్రథమ చికిత్స,తమదైన పద్ధతిలో సాగిన విచారణ పూర్తిగా జరగడంతో పాటు రిమాండ్ చేయడం గమనార్హం.

### రిమాండ్ రిపోర్ట్‌లో ఏముంది:

సదరు సూపర్ కాప్ సారు ఓ మీడియా ముందు మాట్లాడుతూ మధ్యాహ్నం సమయం 3 నుండి 3:30 మధ్యలో గుర్తు తెలియని వ్యక్తి నిందితుడిని గురించిన సమాచారం తమకు అందించాడని తెలిపారు... సాయంత్రం 4 గంటల సమయంలో నిందితున్ని గుర్తించి 4.30 నిమిషాల అదుపులోకి తీసుకున్నామని, ఇంటరాగేషన్ పూర్తి చేసుకొని, నిందితుడి వాంగ్మూలం కూడా నమోదు చేసినట్టు తెలుపుతున్నారు. అదేవిధంగా 5:15 నిమిషాలకు పోలీస్ స్టేషన్ కి తరలించి,లీగల్ ప్రొసీజర్ అంతా పూర్తిచేసినట్లు రిమాండ్ రిపోర్ట్ లో నమోదు చేయడంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి..పోవడానికి తక్కువలో తక్కువ అరగంట సమయం పట్టిందని అనుకున్న, తరువాత జరిగిన సంఘటనలకు మాత్రం అదే నలబై నిమిషాలు పట్టడంలో ఉన్న మతలబు ఏంటో అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేసు నమోదు నుంచి రిమాండ్ వరకు జరిగిన సంఘటనలు విమర్శలకు దారితీస్తుంది.

### తావీజ్ మహిమా:

సూపర్ కాప్ సారుకు ఏమైనా తావీజ్ దొరికి, దానికి ఏమైనా మహిమ ఉందేమో తెలియదు కానీ, రిమాండ్ రిపోర్ట్ పూర్తిగా పరిశీలిస్తే మాత్రం మహిమ గల మంత్రదండమో లేక తావీజ్ మహిమో సదరు సూపర్ కాప్ సారుకు ఉన్నట్టు అనిపిస్తుంది... నిందితుడు పారిపోతుంటే పట్టుకోవడం,ఆ సందర్భంలో అయిన గాయాలకు ప్రథమ చికిత్స అందించడం,తమకు మాత్రమే సొంతమైన విచారణ చేయడం, వారి భాషలో నిందితుడితో నిజాన్ని ఒప్పించడం జరిగినట్టు సమాచారం...

### సినిమా చూపించారుగా:

గుర్తు తెలియని వ్యక్తి సమాచారం అందించడం, సదరు గుర్తు తెలియని వ్యక్తి వివరాలు సూపర్ కాప్ సారుకు తెలియకపోవడం సినిమాటిక్ డ్రామాను తలపిస్తుందనే ఆరోపణలు లేకపోలేదు.ఎవరి ఫోన్ నెంబర్ కు సంబంధించిన సమాచారాన్ని అయిన క్షణాల్లో తెప్పించి, నిజానిజాలు తెలుసుకోవడంలో ముందుండే కమిషనరేట్ పరిధిలో సూపర్ కాప్ సారుకు అసలు తమకు ఆ వ్యక్తి, అదృశ్య శక్తి ఎవరో తెలియదని మొహమాటం లేకుండా మీడియా ముందు చెప్పడం కొసమెరుపు. సారు తావీజ్ మహిమ రావడంలో మాత్రమే పని చేసిందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..అరెస్ట్ నుంచి రిమాండ్ వరకు జరిగిన ఘటనపై ఏదైనా అనుకోని సంఘటన జరిగి మంత్రదండం విరిగిపోవడమో, తావీజ్ జారిపోవడం జరిగిందా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## చత్తీస్‌ఘడ్, బీజాపూర్ అడవుల్లో
# భారీ ఎన్‌కౌంటర్..

12మంది మావోయిస్టులు, ముగ్గురు జవాన్ల మృతి..

ఆయుదాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఒక పక్క లొంగుపాట్లు.. మరోక పక్క దండకారణ్యంలో గాలింపు చర్యలు.. ఎన్‌కౌంటర్లతో దండకారణ్యం నిత్యం ఎక్కడో ఒక చోట పచ్చటి చెట్ల ఆకులపై నెత్తుటి దారలు కారుతునే ఉన్నాయి. అందులో భాగంగానే బుధవారం ఉదయం చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్-దంతెవాడ సరిహద్దులోని బైరంఘాడ్ ప్రాంతంలో కేశ్‌కుతుల్ దండకారణ్యంలో మావోయిస్టులు అక్కడ జరుగు తున్న అబివృద్ధి పనులు అడ్డుకుని ధ్వంసం చేయడానికి 50మందికిపైగా మావోయిస్టులు ఆ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు భద్రత బలగాలకు పక్కా సమాచారం అందడంతో అడవిలో కుంబింగ్ జరుపుతుండగా తారాస పడిన మావోయిస్టులకు, పోలీస్ భద్రత బలగాలకు ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు అరగంటపాటు జరిగినట్లు బస్తర్ రేంజ్ ఐజి సుందర్‌రాజన్ మీడియాకు వెల్లడించారు. కాల్పులు జరిగిన ప్రాంతంలో 12మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యం కాగా, మరో ముగ్గురు పోలీస్ జవాన్లు ఈ ఎదురుకాల్పుల్లో మృతి చెందినట్లు తెలియవచ్చింది. ఆ ప్రాంతంలోనే భారీగా ఆయుదాలు, పేలుడు పదార్థాలను భద్రత బలగాలు స్వాధీనం చేసుకున్నట్లు ఐజి వెల్లడించారు. మృతి చెందిన మావోయిస్టులలో ముఖ్య నక్సలైట్ నాయకులు ఉంటారని భావిస్తున్నారు. పశ్చిమ బస్తర్ డివిజన్‌లోని దండకారణ్యంలో మావోయిస్టులు కొంత కాలంగా ఆ ప్రాంతంలో ఉన్నట్లు భద్రత దళాలకు పక్కా సమాచారం ఉన్నట్లు తెలిపారు. బైరామ్‌ఘాడ్ అడవుల్లో బుధవారం సాయంత్రం వరకు ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. మృతి చెందిన మావోయిస్టు నక్సల్స్‌ను గుర్తించే ప్రక్రియ కొనసాగుతుందని, పూర్తి వివరాలు తెలియవల్సి ఉందని ఐజి సుందర్‌రాజన్ వెల్లడించారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట నిత్యం పదుల సంఖ్యలో మావోయిస్టు బలగాలు దండకారణ్యం చోటు చేసుకున్న ప్రతికూల పరిస్థితులను తట్టుకోలేక పోరాటంతో సాధించేది ఏమిలేకపోవడంతో చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు కల్పిస్తున్న పునరావస పథకాలపై ఆశలు పెంచుకున్న మావోయిస్టులు ఇప్పటికే వందల సంఖ్యలో లొంగిపోయారు. ఎదిఏమైనప్పటికి ఐదు రాష్ట్రాల పరిధిలోని దండకారణ్య ప్రాంతాలలో మావోయిస్టుల ప్రభల్యం, సంఖ్యబలం తగ్గిపోయిందని పోలీస్ అధికారులు వెల్లడిస్తున్నారు. కర్రెగుట్టలాంటి రహస్య ప్రాంతాలను పోలీసుల అదీనంలోకి వచ్చాయని, అక్కడ పోలీస్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు పేర్కొంటున్నారు. చత్తీస్‌ఘడ్‌లో జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లు, అందులో ఒకటో బెటాలియాన్ పిఎల్జిఏ కమాండర్ హెడ్మా, ఆయన సతీమణి మరణం మావోయిస్టులకు, మావోయిస్టు ఉద్యమానికి ఆటంకంగా మారుతుందా..? ఇంక ప్రతికారంతో అందనంత దూరానికి ముందుకు ఉద్యమం దారులు వేస్తుందా..? అన్న చర్చల్లో మేధావివర్గాలు, ప్రజా సంఘాలు చర్చోపర్చలు నిత్యం ఎక్కడో ఒక చోట జరుపుతూనే ఉన్నారు. ఇటీవల జనవరి 1, 2026 రోజున అంత లొంగిపోతామని మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు అభయ్ పేరిట మావోయిస్టు పార్టీ ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. అప్పటి వరకు ప్రభుత్వం, పోలీస్ భద్రత బలగాలు కాల్పులు విరమించాలని, కుంబింగ్ నిలిపివేయాలని ఈ సమయంలో మేమంత నిర్ణయం తీసుకుని ఆయుధాలతో లొంగిపోతామని విజ్ఞప్తి చేసిన ఈ తరుణంలోనే ఈ నెలలో ఇంత పెద్ద ఎన్‌కౌంటర్ జరగడం ఉత్తర భారతంలో చర్చానీయాంశంగా మారింది.

# పవన్ కళ్యాణ్ మీకిది తగునా..?

కొండగట్టుకు వచ్చి అంజన్న సాక్షిగా భేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి .. రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్

**మల్యాల, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు, బుధవారం ఆయన ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ, కోనసీమలో విపత్తులతో తోటలు, కొబ్బరి చెట్ల నష్టం పై తెలంగాణ ప్రజల కన్ను పడిందని బాధ్యతా యుతమైన హోదాలో ఉన్న ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడార ని మండిపడ్డారు, ఇరు రాష్ట్రాల మధ్య సోదర భావం ఉన్న పరిస్థితుల్లో అక్కడో తీరు ఇక్కడో తీరు మాట్లాడడం సరికాదన్నారు, పవన్ కళ్యాణ్ చిరంజీవి, రామ్ చరణ్ సినిమాలకు వివక్ష లేకుండా ఇక్కడ ఎంతోమంది అభిమానులు ఉన్నారన్న విషయాన్ని గ్రహించాలన్నారు, తెలంగాణ ప్రాంత ప్రజలకు ఎంతో ఓర్పు, సహనం, మంచితనం కలిగిన వారని, తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడడం సరి కాదని మాట్లాడేటప్పుడు పరస్పర గౌరవం పాటించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు, కొబ్బరి తోటలపై దిష్టి పడిందన్న పవన్ కళ్యాణ్ యావత్ తెలంగాణ ప్రజానీకానికి కొండగట్టు అంజన్న సాక్షిగా క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు,

**అగ్ని ప్రమాదంపై సీఎంకు వివరించాం..** కొండగట్టు దిగువ ప్రాంతంలో జరిగిన అగ్ని ప్రమాదం లో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు, బాధితులకు ఐదు లక్షల పరిహారం అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి కోరినట్లు మంత్రి తెలిపారు, ఇందుకు గాను సిఎం సానుకూలంగా స్పందించాలన్నారు, అంతేకాకుండా, బాధితులకు కరెంటు, రేకుల షెడ్డు ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు, అనంతరం కాంగ్రెస్పార్టీకి చెందిన అభ్యర్థులను మంత్రి అభినందించారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్ పోల్గొన్నారు,



## ప్రధానమంత్రిని కలిసి
# తెలంగాణ సమ్మిట్‌కు ఆహ్వానం...

ఎంపీ వంశీకృష్ణతో సీఎం-డిప్యూటీ సీఎం....

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో డిసెంబర్ 8-9 తేదీల్లో ఫ్యూచర్‌సిటీలో జరగనున్న "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025" కు కేంద్ర నాయకులను ఆహ్వానించారు. పెద్దపల్లి ఎంపీ డా. గడ్డం వంశీకృష్ణ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మంగళవారం న్యూఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలుసుకొని సమ్మిట్‌కు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. కేంద్ర మంత్రులతో భేటీతరువాత పార్లమెంట్ భవనంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రైల్వే-ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, గృహ నిర్మాణ-పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్లను కూడా ఎంపీ వంశీకృష్ణ నేతృత్వంలోని బృందం కలిసి ఆహ్వానించింది. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌పై చర్చ సందర్భంగా సమ్మిట్‌లో ఆవిష్కరించనున్న తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్, రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడి అవకాశాలు, పరిశ్రమల విస్తరణ, భవిష్యత్ ప్రాధాన్యత రంగాలపై విస్తృతంగా చర్చించినట్టు తెలుస్తోంది. సమ్మిట్ రాష్ట్ర అభివృద్ధికి మైలురాయి భవిష్యత్ తెలంగాణ ప్రగతికి కేంద్ర-రాష్ట్ర సమన్వయం అత్యంత కీలకం అని, ఈ గ్లోబల్ సమ్మిట్ రాష్ట్ర అభివృద్ధి దిశలో ఒక ముఖ్య మైలురాయిగా నిలుస్తుందని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు.

# ఎన్నికల నియామావళి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలి

స్వేచ్ఛాయుతంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహణ

ఎన్నికల వేళ సోషల్ మీడియాపై మరింత నిఘా

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారుసర్పంచ్ ఎన్నికల నేపద్యంలో పోలీస్ అధికారులు,సిబ్బంది నిర్వహించవలసిన విధులు విధానాల పై జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఎస్పి సమావేశాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో గ్రామపంచాయితి ఎన్నికలు మూడు విడుతాలలో జరిగే ఎన్నికలు పూర్తి స్థాయి పటిష్ట భద్రత ఏర్పాట్లతో ప్రశాంత వాతవరణంలో నిర్వహిద్దామని ,ఎన్నికల నిర్వహణలో ఇప్పటికే అనుభవం ఉన్న అధికారులు,సిబ్బంది నూతనంగా డిప్లాయ్ అయిన సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఎన్నికల నియమావళికి విరుద్దంగా వ్యవహరించే వారిపట్ల కటినంగా వ్యవహరిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తూ అక్రమ మద్యం,నగదు, ఉచితల పంపిణీపై నిఘా ఉంచుతూ,ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్క అధికారికి తమ తమ



పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్ గురించి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ చేస్తూ ఎన్నికల నియమావళి విరుద్ధంగా ఓటర్లను ప్రలోభపరిచేలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి, పట్టిష్టమైన బందోబస్తు, పై తగు సూచనలు సలహాలు చేశారు. ఎన్నికల సందర్భంగా గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నెరస్థులతో పాటు, ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడేవారు,రౌడి షీటర్స్ పై,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఉంచి,అవసరం అయితే బైండోవర్ చేయాలని ఆదేశించారు.ఎన్నికల అనంతరం నిర్వహించే విజయోత్సవ ర్యాలీలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచి ,ప్రజా శాంతి భద్రతలకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

### సోషల్ మీడియాపై నిఘా మరింత నిఘా :

గ్రామపంచాయితి ఎన్నికల సందర్భంగా జిల్లాలో సోషల్ మీడియా పై నిఘా ఉంచాలని విద్వేషాలు రేచ్చగోట్టేల , ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు పోస్ట్ చేసిన,షేర్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపిఎస్, డిఎస్పీలు వెంకటరమణ , రఘు చందర్ ,రాములు, ఎస్‌బి,డిసి ఆర్‌బి, ఐ టి సీ ఓ ర్ ఈ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు,సి.ఐ లు, ఎస్. ఐ లు పాల్గొన్నారు.ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇల్లు

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం లో నిరుపేదలకు ఇల్లు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ రాయల్ ఫంక్షన్ హాల్ లో జగిత్యాల పట్టణానికి చెందిన 126 మంది ఆడబిడ్డలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లు 3500 కేటాయిస్తే జగిత్యాల కు4700 లకు హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు అర్బన్ హౌసింగ్ కాలనీ ను జగిత్యాల లో కలపడం జరిగింది గెజిట్ కూడా రావడం జరిగింది అనిజగిత్యాల పట్టణం తో సమానంగా అర్బన్ హౌసింగ్ కాలని అభివృద్ధి చేస్తా అన్నారు.జగిత్యాల పట్టణంలో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి..సమగ్ర జగిత్యాల అభివృద్ధి లక్యంగా పనిచేస్తా...జగిత్యాల కు ముఖ్యమంత్రి గారు 62 కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగింది.జగిత్యాల లో మార్కెట్ లు,వైద్యం,విద్య అభివృద్ధి కి కృషి చేస్తా..పేదల సొంతింటి కల సాకారం చేయాలని ప్రభుత్వ ఉద్దేశం కనుకనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం చేపట్టింది.జగిత్యాల నియోజకవర్గం లో పండగ వాతావరణం లో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ..పేద ప్రజల సొంతింటి కల సాకారం కోసం 4500 పైగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగింది..12 ఇండ్ల లబ్ధిదారులు ఒక కమిటీగా ఏర్పడి కాలని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారుల దృష్టికి సమస్యలు విషయాన్ని తెలపాలి అని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం లో అభివృద్ధి





సంక్షేమం రెండు సమానంగా జరుగుతున్నాయి అని అన్నారు.జగిత్యాల పట్టణ అభివృద్ధి కి ప్రజల సహకారం మద్దతు ఉండాలని ఆకాంక్షించారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ డి ఈ ఆనంద్ తాజా మాజీ కౌన్సిలర్ లు నాయకులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షులు నందయ్యను సన్మానించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షున్నీ శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే. జగిత్యాల నియోజకవర్గం లో సర్పంచ్ ఎన్నికలలో మెజారిటీ గ్రామపంచాయతీలో ఏకగ్రీవ ఎన్నిక జరిగేలా అభ్యర్థులను ప్రోత్సహించడానికి నిర్ణయించారు.

# దివ్యాంగులకు అండగా ఉంటాం

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని,వారు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా సహాయ సహకారాలు అందిస్తామని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులు, వయో వృద్ధుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం శాతవాహన యూనివర్సిటీ సమీపంలో ఉన్న ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితోపాటు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్, వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. దివ్యాంగులైన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరిం చారు. బధిరుల ఆశ్రమ పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని బదిరుల ఆశ్రమ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామ న్నారు. నిపుణులైన అధ్యాపకులను నియమించి సైన్ లాంగ్వేజ్ ద్వారా తరగతులు బోధిస్తామని వివరించారు. దివ్యాంగులు తమలోని దివ్య దృష్టిని వృధా చేయవద్దని.. ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించాలని సూచిం చారు. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు ఇందిరమ్మ ఇళ్ళ మంజూరులో ఐదు శాతం దివ్యాంగులకు కేటాయించేలా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సు పాసుల సమస్య కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. దివ్యాంగులు ఉంటున్న పాఠశాలల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమను సంప్రదించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ కి సూచించారు. వచ్చే ఏడాది (దివ్యాంగుల దినోత్సవం) కల్లా దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో దివ్యాంగులు పాడిన పాటను సీఎం ఆవిష్కరించినట్లు అతిథులు వివరించారు. దివ్యాంగుల శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్ మాట్లాడుతూ చుట్టూ ఉన్న దివ్యాంగులలో అద్భుత ప్రతిభ ఉంటుందని వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. సైన్ లాంగ్వేజ్ లో జనగణమన పాడిన కలెక్టర్ బృందాన్ని అభినందించారు. స్కిల్ ట్రైనింగ్ ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. యూపీఎస్సీ వంటి ఉన్నత ఉద్యోగాల్లో దివ్యాంగులు రాణిస్తున్నారని.. చదువును నమ్ముకుని ముందుకు సాగాలని సూచించారు. వయో వృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ మాట్లాడుతూ రాష్ట్రంలో దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యం పెంచు కోవాలని సూచించారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కలెక్టర్ చేపడు తున్న చర్యలను అభినందించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ స్వరూప రాణి, అధికారులు, వికలాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల, సైబర్ భద్రత పై

# ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల, విద్యార్థులకు సైబర్ జాగృక్త దివాస్ లో భాగంగా ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అనే ప్రత్యేక కార్యక్రమం మోంట్ కార్మెల్ స్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన , నివారణ గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. "సైబర్ నేరాల నుంచి రక్షి ంచుకోవాలంటే అవగాహన తప్పని సరి అని డిజిటల్ జాగ్రత్తలు పెరగాలని సూచించారు. ప్రస్తుతం వ్యాపార పెట్టుబడులు, ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్, ఐ పి ఓ స్కామ్‌ల పేరుతో జరుగుతున్న మోసాలు అత్యధికంగా నమోదు అవుతున్నయని , సైబర్ ఫిర్యాదు లో ,ఆర్థిక నష్టాల పరంగా ఎక్కువ కేసు లు నమోదు అవుతున్నాయని అన్నారు.అంతే కాకుండా ప్రస్తుత కాలంలో వాట్స్అప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి





ఒక్కరు సమాజానికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు . ఉపాధ్యాయులు కూడా సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్.ఐ లు కృష్ణ, దినేష్, మరియు సైబర్ క్రైమ్ సిబ్బంది మరియు ఉపాధ్యాయులు, 200 మంది విద్యార్థులు

# ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

**అదనపు కలెక్టర్ బి.ఎస్. లత**

**కోరుట్ల/మేడిపల్లి, ప్రభాతవార్త:**



ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వేగవంతంగా కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని కావారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం, మరియు రంగాపూర్ గ్రామం, కోరుట్ల మండల కేంద్రంలో రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకొని కొనుగోలు చేసిన వరి ధాన్యంను వెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలన్నారు. ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు. రైతులు తేమ శాతంను పాటిస్తూ కొనుగోలు నిర్వాహకులకు సహకరించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. గోనె సంచుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని సెంటర్ నిర్వాహకులతో సమన్వయం చేసుకోవాలని రైస్ మిల్లు యజమానులకు సూచించారు. రికార్డులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య, క్లస్టర్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు, సెంటర్ ఇంచార్జులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## బఫర్ జోన్ లో నిర్మించిన బేస్మెంట్ కూల్చివేత

**కోరుట్ల, ప్రభాతవార్త:**



కోరుట్ల పట్టణములోని ఐలా పూర్ రోడ్డులో అక్రమంగా నాలాను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తుండగా మున్సిపల్ కార్యాలయము నుండి మోఖాపై వెళ్లి పరిశీలించగా మొరం వేసి నాలాని మూసివేశారు. అట్టి నాలాను మున్సిపల్ కార్యాలయము నుండి మూసివేసిన నాలాను మరల తీసి, బఫర్ జోన్ లో నిర్మించిన బేస్మెంట్ ను కూడా కూల్చి వేశారు. కోరుట్ల పట్టణం లో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయవద్దని, అక్రమ నిర్మాణాలు చేపడితే 2019 నూతన మున్సిపల్ చట్టం ప్రకారం అక్రమ కట్టడాలను తొలగిస్తామన్నారు. ఇంటి నిర్మాణాలలో ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని మున్సిపల్ కమీషనర్ రవీందర్ సూచించారు.

## ముఖ్యమంత్రి హిందూ దేవుళ్ళను హేళన సరికాదు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి హిందూ దేవుళ్లపై వెటకారపు మాటలతో హేళన చేయడం సరికాదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూమందు తాగేటోళ్లకు వేరే దేవుడు అంటూ తాను ..ముఖ్యమంత్రిని అనే విషయాన్ని మరిచిపోయి వ్యంగ్యపు వ్యాఖ్యలు చేయడం, నీకెందుకు రేవంత్ నీకు నచ్చిన దేవుడిని ఎవరు మొక్కు ఏం అన్నారన్నారు. హిందూ దేవతల గురించి సనాతన ధర్మం గురించి పిచ్చి,పిచ్చి గా మాట్లాడితే కెసిఆర్ కు పట్టిన గతే త్వరలో నీకు హిందువులు పట్టిస్తారన్నారు. మీ వాక్యాల్ని వెనక్కి తీసుకుంటూ హిందూ సమాజానికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో తాళం వేసిన ఇంట్లో దొంగలు చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. వివరాల ప్రకారం కురుమ గంగవ్వ గత వారం రోజుల క్రితం ఇంట్లో ఓ పెట్టెలో తన మూడు తులాల బంగారం పెట్టి వ్యవసాయ పనులకు వెళ్లింది. ఈరోజు ఉదయం బంగారం కోసం పెట్టె తీయగా అందులో మూడు తులాల బంగారం కనిపించలేదని, దొంగతనానికి వచ్చిన వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి లోపలికి చొరబడి బంగారం అపహరించి యధాతంగా తాళం వేసి వెళ్లినట్టు చెప్పున్నారు. నిత్యం వ్యవసాయ పనులకు వెళ్తున్న సమయంలో తాళం వేసి వెళ్లామని అయితే తాళం చేసి ఉండడం వలన దొంగతనం జరిగినట్లు గమనించలేదని ఈరోజు పెట్టే చేసి చూసేసరికి అందులో మూడు తులాల బంగారం లేదని కురుమ గంగవ్వ చెపుతుంది. గతంలో కూడా ఇంట్లో ఇరవై వేల రూపాయలు నగదు అపహరణకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం



**కోరుట్ల, ప్రభాతవార్త :** హిందు దేవి దేవతలా పైన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను బిజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్ చెట్లపెల్లి సాగర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న జరిగిన కొత్త గూడెం బహిరంగ సభలో హిందు దేవుళ్ళను కించపర్చి మాట్లాడటం సిగ్గుచేటు అని హిందువులకు వెంటనె బేషరతుగా క్షమాపణ చెప్పాలని, ఇలాంటి వాక్యాలు చేస్తే ఉరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుదవేని మహేష్, తిరుమల వాసు, పోతుగంటి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మాదవేని నరేష్, ఉపాధ్యక్షులు తోట రాజేశం, ముల్క ఆంజనేయులు, మైధాం సత్యనారాయణ, అక్మల్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదిగే మహేష్, బీజేవైఎం అధ్యక్షులు కలాల సాయి చందు, పట్టణ ప్రధాన కార్యదర్శి గోనెల రాజశేఖర్, తదెలా ప్రశాంత్, ఆకుల ఆనంద్, పంబల్ల అజయ్, ప్రేమ్, బీజేపీ బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలలో యాదవ అభ్యర్థులను గెలిపించుకోవాలి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర, జగిత్యాల జిల్లా వ్యాప్తంగా సర్పంచ్ అభ్యర్థులుగా వార్డ్ మెంబర్ లుగా పోటీ చేస్తున్న యాదవ అభ్యర్థులను పార్టీలకతీతంగా యాదవులందరు మద్దతు ఇచ్చి గెలిపించుకోవాలని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు. కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ లో గ్రామ యాదవ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముక్కెర నర్సు లింబాద్రి యాదవ్ యాదవ సంఘ సభ్యులు మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా యాదవులు చాలా గ్రామాలలో పోటీ చేస్తున్నారని వారందరికీ యాదవ సంఘం జగిత్యాల జిల్లా శాఖ సభ్యులు అండగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి దేవయ్య, యూసుఫ్ నగర్ యాదవ సంఘ పెద్ద మనుషులు పాశపు రాములు, ముక్కెర పెద్ద మల్లయ్య, ముక్కెర పెద్ద లింబాద్రి, పంతంగి శంకర్, బర్లసంఘం సభ్యులు, గంగ మల్లయ్య, ముక్కెర గంగాధర్, ముక్కెర రమేష్ దండికే గంగాధర్, పాశం వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎస్ఐ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నియమాలు, పాటించాలని గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. షీటీం, విద్యార్థుల యొక్క క్రమశిక్షణ వారి భవిష్యత్తును నిర్ణయిస్తుందని, సరైన లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత నామినేషన్ల పరిశీలన పూర్తి

**ఎంపిడిఓ దీపిక**

**.బయ్యారం,ప్రభాత వార్త**

మండలంలోని రెండో విడత పంచాయతీ ఎన్నికల సందర్భంగా 29 గ్రామపంచాయతీ సర్పంచులకు 167 నామినేషన్ దరఖాస్తులు స్వీకరించారు. అదేవిధంగా 252 వార్డు సభ్యులకు గాను 679 నామినేషన్లు అధికారులు స్వీకరించగా బుధవారం మండలంలో నామినేషన్ల పరిశీలన సందర్భంగా ఆర్ఓ లు,ఏఆర్వోలు సరైన పత్రాలు దాఖలు చెయ్యని కొంతమంది వార్డు మెంబర్లను,సర్పంచ్ అభ్యర్థుల దరఖాస్తులను ఎన్నికల అధికారులు ఆర్ఓలు ఏఆర్వోలు తిరస్కరనకు గురైనట్లు తెలిపారు. మండలంలో 29 జిపిలకు గాను సర్పంచ్ అభ్యర్థులు 142 దరఖాస్తులను అనుమతించినట్లు తెలిపారు. 679 వార్డులకు నామినేషన్ స్వీకరించగా 667 వార్డు సభ్యులు నామినేషన్లకు పోటీలో అర్హులుగా ప్రకటించినట్లు మండల ఎన్నికల అధికారులు తెలిపారు. మండలంలో 29 జిపి పరిధిలో 252 వార్డులలో 17 వార్డులకు గాను ఒక్కరే నామినేషన్లు వేయడంతో వారి నామినేషన్లు ఎన్నికల ప్రక్రియ ప్రకారం ఆమోదించబడి ఏకగ్రీవంగా ప్రకటించనున్నట్లు సమాచారం. రిశీలన పూర్తి అయినా వార్డు సభ్యులకు,సర్పంచ్ అభ్యర్థులకు ఎన్నికల ప్రక్రియ ప్రకారం గుర్తులు కేటాయించనున్నట్లు మండల ఎంపీడీవో దీపిక బుధవారం తెలిపారు.

# ప్రతిష్టాత్మకంగా తుంగూరు సర్పంచ్ స్థానం

## సర్పంచ్ పదవికి పోటీపడుతున్న నలుగురు అభ్యర్థులు

## 30 ఏళ్ల తర్వాత మళ్లీ బరిలోకి మాజీ నాయకుడు

బీర్ పూర్ ప్రభాత వార్త.జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామ రాజకీయాలు అతి రసవత్తరంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగుతున్నాయి. పోటీకి సై అంటూ పోటాపోటీగా నామినేషన్లు వేశారు.సర్పంచ్ పదవికి నేనంటే నేనంటూ పోటీదారులు పోటీ పడుతున్నారు. మాజీ నాయకులు గతంలో తము చేసిన అభివృద్ధి పనులను చెప్పుకుంటూ మరింత అభివృద్ధి చేస్తామంటూ నామినేషన్ వేస్తే, యువతగా గ్రామంలో మార్పు తీసుకొస్తా అని యువ నాయకులు నామినేషన్ వేస్తున్నారు. వీరందరి మధ్యన జనం మర్చిపోయాడు అనుకున్న నాయకుడు రాజగోపాల్ రావు మళ్ళీ నా జీవితం గ్రామ సేవకే అంకితం అంటూ సర్పంచ్ స్థానానికి పోటీపడుచున్నారు. జీవిత చరమంకంలో సర్పంచ్ స్థానానికి సై అంటూ గట్టి పోటీనిస్తూన్నారు.పుట్టి పెరిగిన గ్రామంలో జీవితాన్ని గడుపుతూ గ్రామ ప్రజలకు సేవ చేయాలని తన జీవిత సంకల్పం అని తెలుపుతున్నారు. 30 సంవత్సరాలకు ముందు గ్రామంలో సర్పంచ్ గా ఎన్నికై గ్రామ ప్రజలకు సేవ చేశానని అప్పటి కాలంలోనే గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకొని వెళ్లడానికి తన వంతుగా కృషి చేశానని తెలిపారు. గతంలో తుంగూరు గ్రామాభివృద్ధిలో కుటుంబ పాత్ర ఎనలేనిదని తుంగూరు గ్రామానికి అభివృద్ధి కోసం పాఠశాల భవనాలు నిర్మించడానికి తన అమ్మానాన్న పేరు మీద స్థలాన్ని ఇచ్చానని, అలాగే అనేక సామాజిక సేవ కార్యక్రమాల్లో పాలుపంచుకున్నమని తెలిపారు. తను ఎక్కడ ఉన్నా తన గ్రామాన్ని మర్చిపోలేదని కొన్ని సమస్యల కారణంగా కొన్ని రోజులు గ్రామానికి దూరమై పరదేశానికి వలస వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. మళ్లీ ఇన్ని రోజుల తర్వాత గ్రామంలో సర్పంచ్ స్థానం జనరల్ గా రిజర్వ్ కావడంతో పోటీ చేస్తున్నానని తెలిపారు. గతంలో గ్రామానికి ఎంతో సేవ చేశామని ఇప్పుడు వచ్చిన అవకాశంతో తన జీవితం చివరి దశలో గ్రామ సేవలో గడపాలని కృత నిశ్చయంతో ఉన్నానని గ్రామంలోనే ఉంటూ ప్రజాసేవలో గడపాలని సంకల్పంతో సర్పంచ్ పదవికి పోటీ పడుతున్నట్టు తెలిపారు. ఈ సర్పంచ్ పదవి ఏదో ఆశించి పోటీపడుతున్నది కాదని గ్రామ అభివృద్ధిలో వెనుకబడిందని మండలంలో అతిపెద్ద మేజర్ గ్రామానికి గ్రామపంచాయతీ దిక్కులేదని ఈ దుస్థితి మన గ్రామానికి ఎందుకు వచ్చిందని బాధనిపిస్తుందని తెలిపారు.ఒకప్పటి గ్రామ పరిస్థితులు చూసి ఇప్పటి పరిస్థితులను చూసి బాధనిపించిందని ఎందుకు ఈ గ్రామం అభివృద్ధిలో ఇంత వెనుకబాటుగా ఉందని బాధతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని కృత నిశ్చయంతో సర్పంచ్ గా నామినేషన్ వేసినట్టు తెలిపారు. గతంలో గ్రామ అభివృద్ధి కోసం తన కుటుంబ సభ్యులు ఎంతో భూమిని దానంగా ఇచ్చారని అదేవిధంగా గ్రామపంచాయతీ భవనాన్ని కూడా గెలిచిన వెంటనే నిర్మాణం చేస్తానని తెలిపారు. 30 సంవత్సరాల తర్వాత ప్రజా సేవ చేయాలని సంకల్పంతో మీ ముందుకు వస్తున్నాను ఎటువంటి నిధులు లేని కాలంలో పంచాయతీకి వచ్చే డబ్బులతో గ్రామ అభివృద్ధి ఎంతో గొప్పగా చేశానని అంతకంటే మరింత గొప్పగా తుంగూరు గ్రామ అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముందుకు వస్తున్నానని. ప్రజలంతా ఆలోచించి తమ గ్రామ అభివృద్ధికి ఎవరైతే సహకరిస్తారో గ్రామ అభివృద్ధిలో ఎవరైతే పాలుపంచుకోగలుగుతారు ఎవరైతే గ్రామానికి ఎటువంటి స్వార్థం లేకుండా సేవ చేయగలరు అలాంటి నాయకున్ని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని కోరుతున్నట్టు తెలిపారు.

## సిలిండర్ బుడ్డీలు పట్టుకున్న దొంగ అరెస్ట్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :

జగిత్యాల పట్టణ పరిధిలో డోమెస్టిక్ వంట గ్యాస్ బుడ్డిలను దొంగిలిస్తున్న దొంగ వివరాలను డిఎస్పీ రఘు చందర్ వెల్లడించారు. జగిత్యాల పట్టణానికి చెందిన షేక్ సుమేర్ అనే వ్యక్తి గత కొద్దిరోజులుగా ఇండ్లలోకి దూరి బయట ఉంచుతున్న వంట గ్యాసు బుడ్డిలను దొంగిలిస్తున్న క్రమంలో బాధితుల ఫిర్యాదు మేరకు సిసి టివి ఫుటేజ్ ఆధారంగా దొంగను పట్టుకుని దాదాపు 38 సిలిండర్లు స్వాదీనం చేసుకున్నారని తెలిపారు.గతంలో సిలిండర్ గోదాం లో పని చేసినట్టు, నిందితుడిపై పలు కేసులు నమోదు కూడా అయినట్టు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ పట్టణ పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## బార్ అసోసియేషన్ సభ్యత్వం నుంచి సస్పెండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి న్యాయవాద కార్యవర్గం నుంచి ప్రెసిడెంట్, మెంబర్ లకిడి భాస్కర్‌ను ఒక సంవత్సరం పాటు సస్పెండ్ చేస్తూ షోకాజ నోటీస్ జారీ చేసినట్లు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్, కె.శ్రీనివాస్ తెలిపారు. న్యాయవాద సభ్యుల నిర్ణయానికి, అభీష్టానికి వ్యతిరేకంగా, ప్రెసిడెంట్, మెంబర్ లకిడి భాస్కర్ ప్రవర్తనపై చర్యలకు, మెజారిటీ ఇసి సభ్యులు ఇచ్చిన వినతి పత్రం మేరకు మంగళవారం ఏర్పాటు చేసుకున్న మన అత్యవసర ఇసి మీటింగ్‌లో హాజరైన సభ్యుల ఏకగ్రీవ నిర్ణయం మేరకు లకిడి భాస్కర్‌ను పెద్దపల్లి బార్ అసోసియేషన్ సభ్యత్వం నుండి ఒక సంవత్సరం పాటు సస్పెండ్ చేస్తూ, షోకాజన నోటీసు జారీ చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే ప్రస్తుత బార్ వైస్ ప్రెసిడెంట్ తనకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ హాజరైన ఇసి సభ్యులు ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు.

## దుర్గం ప్రమీల నగేష్ దంపతులకు ఘన సత్కారం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా మహిళా శిశు వికలాంగుల సంక్షేమ శాఖ నిర్వహించిన వేడుకలు ఈసారి కేవలం సాంప్రదాయ కార్యక్రమాలకే పరిమితం కాలేదు. సమాజం కోసం మునిగి పనిలో పడేవారిని గౌరవించే వేదికగా నిలిచాయి. సమాజానికి అండగా నిలుస్తున్న సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయం వ్యవస్థాపకులు మార్షల్ దుర్గం ప్రమీలనగేష్ దంపతులను జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు. జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, డీఎం అండ్ హెచ్ఓ, సిడిపిఓ, లీగల్ అడ్వైజర్లు, అనేక శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి స్కూల్ ను సందర్శించిన ప్యానల్ ఇన్స్పెక్షన్ టీం

సుల్తానాబాద్, ప్రభాతవార్త



గర్రెపల్లి మోడల్ స్కూల్ ను గంగాధర మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పద్మ అధ్యక్షతన బృందం సందర్శించారు. ఉపాధ్యాయుల బోధన, వారి యొక్క లెసన్ ప్లాన్స్, బేస్ లైన్ టెస్ట్, ఎస్ ఏ వన్ పరీక్ష పేపర్స్ పరిశీలించారు. మధ్యాహ్నం సమయంలో ఫిజిక్స్ ల్యాబ్, బయాలజీ ల్యాబ్, కెమిస్ట్రీ ల్యాబ్స్ ను లైబ్రరీ ,బ్యూటీ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ లను మధ్యాహ్న భోజన విధానం తీరు ను పరిశీలించారు. మోడల్ స్కూల్లో పరిశుభ్రతను విద్యార్థుల క్రమశిక్షణ ను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ గోల్డీ బాల్బీర్ కౌర్ , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పట్టుదలతో అంగవైకల్యాన్ని జయించాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు

### ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** దివ్యాంగులు మనోధైర్యంతో జీవితంలో ఉన్నత శిఖరాలు సాధించే దిశగా పనిచేయాలని, జీవితంలో ఎదిగేందుకు అంగవైకల్యం అడ్డం కావద్దని, పట్టుదలతో, ఆత్మస్థైర్యంతో అంగవైకల్యాన్ని జయించాలని, దానికి అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు ప్రభుత్వం అందిస్తుందని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. బుధవారం జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగవైకల్యం శారీరకమే కానీ మానసికం కాదు అని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పపంచ అందుల క్రికెట్ కప్ పోటీలలో విజయం సాధించి భారతదేశానికి ప్రపంచ క్రికెట్ కప్ అందించారని, పారాలింపిక్ ఒలంపిక్స్ క్రీడలలో కూడా రాణిస్తున్నారని అన్నారు. దివ్యాంగులు ఏకాగ్రతతో ఓపికతో పనులు సాధించే దిశగా కృషి చేయాలని విఫలం చెందితే నిరాశ చెందకుండా మళ్లీ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ లీగల్ లీడ్ ఎన్.శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ భాను, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, డిఎంహెచ్ఓ డాక్టర్ వాణిశ్రీ, అడిషనల్ డిఆర్డిఏ శ్రీనివాస్, సూపరింటెండెంట్ రాజయ్య, ఎఫ్ఆర్ఓ స్వర్ణ లత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ జంబూరీలో మెరిసిన సింగరేణి స్కౌట్స్-గైడ్స్

గోదావరిఖని ,ప్రభాతవార్త:




భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్నో (ఉత్తరప్రదేశ్)లో జరిగిన 19వ నేషనల్ జంబూరీలో సింగరేణి నుండి మొత్తం 35 మంది విద్యార్థులు పాల్గొని జాతీయస్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించారు. నవంబర్ 23 నుంచి 29 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో 15 మంది స్కౌట్స్, 8 మంది గైడ్స్తో పాటు 12 మంది యూనిట్ లీడర్లు పాల్గొన్నారు.రామగుండం ఏరియా–1 నుండి 4 మంది స్కౌట్స్, 5 మంది గైడ్స్, భూపాలపల్లి నుండి 2 మంది స్కౌట్స్, 2 మంది గైడ్స్ హాజరయ్యారు. లీడర్లలో బుచ్చయ్య, దేవేందర్, కుమార్, లక్ష్మీకుమారి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన సింగరేణి యాజమాన్యం, రామగుండం ఏరియా–1 జీఎం లలిత్‌కుమార్, జీఎం పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పి.ఓ హనుమంత్‌రావుకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీకాంతాచారి చిత్రపటానికి ఘనంగా నివాళులు

### టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్

గోదావరిఖని ,ప్రభాతవార్త:



తెలంగాణ మలిదశ తొలి ఉద్యమకారుడు అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రామగుండం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన తెలంగాణ ఉద్యమం లో అమరుడు అయిన కాసోజు శ్రీకాంతాచారి చిత్ర పటానికి బుధవారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో మొదటి ఆత్మత్యాగి కాసోజు శ్రీకాంతచారి 3 డిసెంబర్ 2009 తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయం. అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ , పార్టీ రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప, పార్టీ కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగారపు శివకృష్ణ, నాయకులు బొమ్మ శ్రావణ్ కుమార్ గౌడ్, ఆయన బాలసాని కొమురయ్య గౌడ్, గంధం పూషాలు, రాధా, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం కోసం కృషి చేస్తా

### బార్ కౌన్సిల్ కు పోటీచేయు అభ్యర్థి పోలు వెంకట రాజ్ కుమార్

గోదావరిఖని ,ప్రభాతవార్త:

న్యాయవాదుల సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులలో ఉండి కృషి చేస్తానని కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, పోలు వెంకట రాజ్ కుమార్ అన్నారు.బుధవారం గోదావరిఖని బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమైన రాజ్ కుమార్ రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా న్యాయవాదులను అభ్యర్థించారు. రాజ్ కుమార్ మాట్లాడుతూ మన ఉమ్మడి జిల్లా చెందిన న్యాయవాది వామణారావు దంపతుల హత్య నడి రోడ్డు పై పట్టపగలు జరిగిన తీరు తెలిసిందే అదే విదంగా రాష్ట్రం లోని పలు ప్రాంతాలలో న్యాయ వాదుల పై దాడు లు జరుగుతున్నాయి.కావున తనను గెలిపిస్తే న్యాయవాద రక్షణ చట్టం కొరకు రాష్ట్రంలోని న్యాయవాదులను కలుపుకొని పోరాటం చేస్తానని ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులుతౌటం సతీష్ ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్,ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య , కమిటీ సభ్యులు ముచ్చకుర్తి కుమార్,ప్రదీప్ కుమార్,పెర్క మనోహర్,పంగశంకర్ సీనియర్ న్యాయవాదులు కిషన్ రావు ,, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు..

# సీఎం గారు...ఫోర్త్ సిటీ కలలు మానండి

## -ఆగిపోయిన సిటీ పనులు పూర్తి చేయండి
## -కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గంలో కెసిఆర్ ప్రభుత్వ హయంలో ప్రారంభించిన అభివృద్ధి పనులు పూర్తయ్యే దశలో ఉన్నాయని వాటికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని గత రెండు సంవత్సరాలుగా అసెంబ్లీలోనూ, ప్రెస్ మీట్ లోనూ కోరుట్ల నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డిని సంబంధిత మంత్రులను కలిసి విజ్ఞప్తి చేస్తున్నా గానీ పట్టించుకోవటం లేదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు . పూర్తయ్య దశలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి భవనానికి అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డి పేరును పెట్టినా నాకు అభ్యంతరం లేదని తెలిపారు.వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేసి ప్రభుత్వాసుపత్రి భవనాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పూర్తయ్యే దశలో ఉన్న ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ కు కూడా నిధులు విడుదల చేసి ప్రారంభించాలన్నారు. సీఎం గారు... ఏఐ స్మార్ట్ సిటీ, ఫోర్త్ సిటీ కలలు



మానండి. పట్టణాలలో పూర్తయ్యే దశలో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్త పథకాలు ప్రకటించకపోయినా పోయిన పర్వాలేదు, కానీ కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేసి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నూతన రోడ్లు లేవు, డ్రైనేజీలు దారుణంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి శిథిలావస్థలో ఉందని పెచ్చు లు ఊడి పోతున్నాయని వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేసి కొత్త భవనాన్ని నిర్మించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్విప్మెంట్లు, స్టాఫ్, కనీస వసతులు అన్నీ పెండింగ్లో ఉన్నాయని నియోజకవర్గ ప్రజల ఆరోగ్యమే దృష్టిలో పెట్టుకొని తక్షణమే అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర రావు, మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, మాజీ కౌన్సిలర్లు అంగడి పురుషోత్తం, బంగారు కాళ్ల కిషోర్, బిఆర్ఎస్ నాయకులు మెరుపు తేజ, ఎనిగందుల శ్రీనివాస్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, శరత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్‌లో అవినీతి జరుగుతుందని బిజెపి ధర్నా

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణంలోని మున్సిపల్ అధికారుల అవినీతి అక్రమాలపై బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట బిజెపి శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికెల నవీన్ లు మాట్లాడుతూ మున్సిపల్ లో బిల్ కలెక్టర్ నుండి కమిషనర్ వరకు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని మున్సిపల్ లో టౌన్ ప్లానింగ్ రెవెన్యూ డిపార్ట్మెంట్ సానిటేషన్ డిపార్ట్మెంట్ల లో అక్రమంగా మోటివేషన్లలో అవినీతి అక్రమాలు భారీగా జరిగాయని తక్షణమే చర్యలు తీసుకోవాలని డిజిల్ పెట్రోల్ కుంభకోణం క్రీడా మైదానాల పేరు మీద ప్రైవేటు భూములలో ఏర్పాటుచేసి లక్షలాది రూపాయలను దోచుకున్నారని మండిపడ్డారు. తాగునీటి సమస్య వీధి దీపాలు, స్మశాన వాటికల అభివృద్ధి జరగక సిసి రోడ్లు సక్రమంగా లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఏమి పట్టించుకోకుండా మెట్పల్లి మున్సిపాలిటీ అవినీతి అక్రమాలకు అడ్డగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ లో ప్రైవేట్ గా ఉద్యోగం చేస్తున్న కొంతమంది ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వము రెగ్యులేషన్ చేయాలని చెప్పి ఆదేశాలు జారీ చేస్తే స్థానిక బడా అధికారి మామూలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగుల కనుసన్నాల్లో ప్రైవేటు ఉద్యోగులు ప్రజల నుండి



అవినీతి అక్రమాలకు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు సుంకేటి విజయ్, కుడుకల రఘు, ఉపాధ్యక్షులు మర్రి నందకిషోర్, మద్దెల లావణ్య, బొడ్ల నగేష్, జంగుల అనిల్, జెట్టి రూపేష్, కార్యదర్శులు బోడ్ల ఆనంద్, అరిగెల రాకేష్, మొగిలిపాక రాజయ్య, కోశాధికారి తల్లోజి భాస్కర్, సీనియర్ నాయకులు తోకల సత్యనారాయణ, కొయ్యల లక్ష్మణ్, లోలపు అనిల్, కలాలి రాజారెడ్డి, బీజేవైఎం నాయకులు గోపనవేణి రమేష్ యాదవ్, కలిగోట శ్రీకాంత్, బోడ్ల గౌతం, నూనె క్రాంతి, కిరణ్, భీమనాతి విజయ్, బొడ్ల రాహుల్, ప్రణయ్ గౌడ్, శంభోజి వివేక్, మహిళా నాయకురాలు సోమిడి సునీత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద కుటుంబాలకు వడ్డీలేని రుణ సదుపాయం

## -బాధిత కుటుంబాలకు 5 వేల చొప్పున అందజేత
## -మానవత్వం చాటుకున్న జిల్లా మహిళా సమాఖ్య

మల్యాల, ప్రభాత వార్త:




కొండగట్టు లో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులకు జిల్లా మహిళ సమైక్య మానవత హృదయంతో బుధవారం ఒక్కో కుటుంబానికి 5000 చొప్పున 30 మందికి రూ. 1,50,000 ఆర్థిక సహాయం అందజేశారు, ఈ మేరకు కుటుంబ యజమాని పేరట చెక్కులను అందజేశారు, అంతేకాకుండా, ఐదు వంట స్టవ్ లను కూడా అందజేశారు, ఈ సందర్భంగా జిల్లా అదనపు గ్రామీణ అధికారి సునీత మాట్లాడుతూ, అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తామని తెలిపారు, కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు రమేష్, నారాయణ, ఏపీఎం గంగాధర్, సిబిఓ కోఆర్డినేటర్స్ దేవయ్య సంతోష్ టిసిఎం నాగేశ్వరరావు రమేష్ నారాయణ ఏబీఎన్ , దేవరాజ్,గంగాధర్ సిసి హుస్సేన్, గంగరాజన్, కృష్ణమోహన్,మల్లేశం,అశోక్, మల్యాల మండల అకౌంటెంట్ సరిత పాల్గొన్నారు.




# దివ్యాంగులకు అండగా ఎన్నో చట్టాలు

## -సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్‌రావు

మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:



దివ్యాంగులకు అండగా ఎన్నో చట్టాలు ఉన్నాయని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులకు ప్రభుత్వ పరంగా అనేక సంక్షేమ పథకాలే కాకుండా న్యాయపరంగా కూడా అనేక చట్టాలు అండగా ఉన్నాయని అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో కూడా వికలాంగులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, లోక్ అదాలత్ మెంబర్స్ వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడీ సుధాకర్, వికలాంగుల సంఘం ప్రతినిధులు గుమ్మడి లక్ష్మి నర్సయ్య గౌడ్, జంబుక రాజయ్య, ఎర్రం నర్సయ్య, గొండ రాజేశ్వర్ మరియు బార్ సభ్యులు పాల్గొన్నారు.

## సుజిత్ రాను కలిసిన
# డిసిసి అధ్యక్షులు నందయ్య

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



ఇటీవల నూతనంగా నియమకమైన కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గాజెంగి నందయ్య బుధవారం టీపీసీసీ డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగ నూతనంగా ఎన్నికైన డిసిసి అధ్యక్షులు నందయ్య ను సుజిత్ రావు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కిసాన్ కాంగ్రెస్ సెల్ రాష్ట్ర జాయింట్ కో కన్వీనర్ వాకిటి సత్యం రెడ్డి, టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అంధె మారుతి, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుతుబుద్దీన్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, మొగిలిపేట వి డి సి మాజీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్, ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్, మగ్గిడి నందం, కల్లెడ గంగాధర్, మామిడి రాజశేఖర్ రెడ్డి, సింగరపు అశోక్, ఇప్పపెల్లి గణేష్, బైండ్ల శ్రీకాంత్, దినేష్, ప్రభాకర్, మల్లేష్, ప్రశాంత్, సమీర్, సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి వ్యయ వివరాలపై అవగాహన కల్పించాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పోటీలో ఉన్న తుది జాబితా ప్రకటించిన అనంతరం వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరీమ అగర్వాల్ సూచించారు. గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల నామినేషన్ లో భాగంగా బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. మండల కేంద్రంలోని ఆర్ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. నామినేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపాలని వివరించారు. అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు సిబ్బందికి తగు సూచనలు



చేశారు. కేజీ టూ పీజీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల తరగతి గదిలోని విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం మెనూపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి, ఇంచార్జి ఎంపీడీఓ శ్రీధర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.




## వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

వాహనదారులు తప్పనిసరిగా సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని ఏ ఎం వి ఐ రజనీదేవి పేర్కొన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలములో వాహనాల తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. వ్యవసాయం పేరుతో ఉన్న ట్రాక్టర్లను రవాణాకు వినియోగించరాదన్నారు. ప్రభుత్వనిబంధనల ప్రకారము వాహనాల నంబర్ ప్లేట్లు ఉండాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని సూచించారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. తనిఖీలలో10 వాహనాలను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ విద్యా దినోత్సవం విజయవంతం.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

బీజేఆర్ వ్యవసాయ కళాశాల సిరిసిల్లలో వ్యవసాయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ మేరకు భారత తొలి రాష్ట్రపతి,వ్యవసాయ మంత్రిగా సేవలందించిన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జయంతిని పురస్కరించుకొని ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో జిల్లెల,నేరెళ్ల,మండేపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలు,తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ సునీతాదేవి మాట్లాడుతూ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి,వ్యవసాయ రంగ బలోపేతంలో చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. ఆధునిక హైటెక్ వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు పెరుగుతున్న ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు. అలాగే



విద్యార్థి వ్యవహారాల బాధ్యులు రాజా మాట్లాడుతూ బి.ఎస్.సి (వ్యవసాయం) కోర్సులో ప్రవేశావకాశాలు, ఉన్నత విద్య, ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకింగ్ రంగాలలో లభించే విస్తృత ఉద్యోగావకాశాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు పంట ప్రదర్శనా ప్లాట్లు, ఏ ఈ ఎల్ పి యూనిట్లు,మట్టి శాస్త్ర ల్యాబ్,మొక్కల సంరక్షణ ప్రయోగశాల,వ్యవసాయ యంత్రాలు పరికరాల ప్రదర్శన,సీరికల్చర్ పట్టు పురుగుల పెంపకం యూనిట్,మష్రూమ్ ఉత్పత్తి యూనిట్ లు సందర్శించారు.

## వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ లక్ష్మీ నరసింహస్వామి దివ్య క్షేత్రంలో ద్వితీయ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.ప్రముఖ జ్యోతిష్య వాస్తు ఆగమ శాస్త్ర పండితులు శ్రీమాన్ శ్రీ నమిలకొండ రమణాచారి స్వామి ఆధ్వర్యంలో విశ్వక్ సేవ, పుణ్యాహవాచనము,ధ్వజారోహణ కార్యక్రమాలు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కనుల పండవగ జరిగాయి. ఇందులో భక్తులు గరుడ తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సాయంకాలం స్వామివారి ఎదురుకోళ్ల ఉత్సవమువైభవంగా సాగింది. గురువారం రోజున జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి శిష్య బృందం శ్రీకాంత్ ఆచార్యులు, రామకృష్ణమాచార్యులు, శశాంక్,వినయ్ కుమార్ ఆచార్యులు, శ్రీకాంతకౌశిక్ వివేక్ స్వామి,గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని సిరికొండ గ్రామానికి చెందిన కుమ్మరవేణి రాజు ఇటీవల మరణించగా జూబ్లీ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. సిరికొండ గ్రామంలోగల బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు అందజేశారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అయితే మృతుడు రాజు జూబ్లీ ఎన్నికల ప్రచారములో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తరపున ప్రచారం చేశారు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

## ఎన్నికలు సజావుగా సాగేలా సహకరించాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా, పండుగ వాతావరణములో జరుపుకోవాలని స్థానిక ఎస్ ఐ అశోక్ పేర్కొన్నారు. మండలములోని వల్లంపట్ల గ్రామములో బుధవారం బస్ స్టాండ్ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎలాంటి గొడవలకు తావు ఇవ్వకూడదని సూచించారు. ఈ నెల 14న జరిగే ఓటింగ్ లో ఓటర్లు నిర్భయంగా ఇష్టమున్న అభ్యర్థికి ఓటు వేసే స్వేచ్ఛ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కొమురయ్య, కానిస్టేబుల్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో బిజెపి నాయకుల నిరసన

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



హిందూ దేవుళ్ళపై సీఎం చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ కమిటీ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు . ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి కేటీఆర్ నేను దేవుళ్లను నమ్మ అన్న వ్యక్తి ని హనుమాన్ స్వామితో కూర్చోబెట్టి హనుమాన్ జపం చేయించిన ఘనత బిజెపిది అన్నారు . హిందూ దేవుళ్లను హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఏ స్థాయి వ్యక్తినైనా బిజెపి వదిలిపెట్టదని హెచ్చరించారు .ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న వ్యక్తి హిందూ భావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం బాధ్యతారాహిత్యం అన్నారు. హిందూ సమాజం శాంతిని ప్రేమిస్తుంది కానీ అవమానాన్ని అస్సలు సహించదన్నారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రామ్ ప్రసాద్, సీనియర్ నాయకులు గూడూరి భాస్కర్, పట్టణ ఉపాధ్యక్షులు మోర శ్రీహరి అంకారపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, కొండ నరేష్, అధికార ప్రతినిధులు మోర రవి, శ్రీనివాస్ , సురేష్, సూరం వినయ్, చొక్కి శ్రీనివాస్, రచ్చ రాహుల్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో ముందుకు వెళ్లాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో ముందుకు వెళ్లాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఆటల పోటీల కార్యక్రమం బుధవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ దివ్యాంగులు అందరితో పాటు చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో సెర్ప్ ఆధ్వర్యంలో త్వరలో యూడీఐడీ కేంద్రం అందుబాటులోకి రానున్నదని తెలిపారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మీ వికలాంగుల సంఘానికి ఎస్ బీ ఐ ఆధ్వర్యంలో రూ. 8 లక్షల బ్యాంక్ లింకేజ్ రుణం పత్రాన్ని ఆ సంఘం బాధ్యులకు ఇంచార్జి కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల కబడ్డీ పోటీలకు శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి ఎంపిక

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి 51వ జూనియర్ బాలికల కబడ్డీ పోటీలకు ఆశ్రిత ఎంపికయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సెలక్షన్ టోర్నమెంట్ లో ప్రతిభ కనబరిచి నల్గొండ జిల్లాలో జరిగే 51వ రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ జట్టుకు శ్రీ కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని ఆశ్రిత ఎంపిక పట్ల స్కూల్ కరస్పాండెంట్ రాజు రెడ్డి అభినందించారు . కబడ్డీ అసోసియేషన్ సభ్యులు మునుకు మల్లారెడ్డి , సింగారపు తిరుపతి , బొడ్డు నారాయణ, దేవదత్త ప్రభాకర్ , వ్యాయామ ఉపాధ్యాయులు నవీన్, బాబు అభినందించారు.




## ఎంపీడీఓ కార్యాలయం,ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ తనిఖీ.

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త



..గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం, ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. తంగళ్ళపల్లి ఎంపీడీఓ కార్యాలయం, అలాగే జిల్లెల వద్ద ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ను పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నవీన్, భారతి, ఎంపీడీఓ లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గజసింగవరం పంచాయతీ సర్పంచ్ గా ఉమ్మారెడ్డి విమల నామినేషన్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఉమ్మారెడ్డి విమల బుధవారం నామినేషన్ వేశారు. గ్రామస్తులతో కలిసి నామినేషన్ ను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో గ్రామ అభివృద్ధే లక్ష్యంగా బరిలో ఉంటున్నట్లు ప్రకటించారు. గ్రామస్తులంతా ఓటింగులో పాల్గొని మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. రమేష్,అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో మొదటి, రెండు విడతలలో ఎక్కడ కూడా సింగిల్ నామినేషన్ మాత్రమే దాఖలైన స్థానాలు లేవని జిల్లా కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అవసరమైన మీద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డిసెంబర్ 6న పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ..జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో అంతర్ జిల్లాల చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో డిపివో రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు మదన్మోహన్, రేవంత్, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసీసీ, కంట్రోల్ రూమ్ ,ఎం సిఎంసి కేంద్రాన్ని పరిశీలించిన జనరల్ అబ్జర్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా జనరల్ అబ్జర్వర్ జి.రమేష్ బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఎం సి ఎం సి (మీడియా సర్టిఫికేషన్ , మానిటరింగ్ కమిటీ), ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ రూమ్, ఏం సి సి కంట్రోల్ రూమ్ మరియు ఫిర్యాదు కేంద్రాన్ని పరిశీలించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఫిర్యాదులకు తక్షణ ప్రతిస్పందన అవసరమని మరియు ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా మరియు శాంతియుతంగా జరిగేలా మోడల్ ప్రవర్తనా నియమావళి (ఎం సి సి)ని కఠినంగా అమలు చేయాలని తెలిపారు.ఫిర్యాదు రిజిస్టర్లు, డాక్యుమెంటేషన్ మరియు రియల్‌టైమ్ మానిటరింగ్ సిస్టమ్‌లను సమీక్షించారు, వాటి పనితీరు మరియు సత్వర ఫిర్యాదుల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎం సి సి, కంట్రోల్ రూమ్, ఎం సి ఎం సి సభ్యులు 24.7 కంట్రోల్ రూమ్ ద్వారా అందిన అన్ని ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన చర్యల కోసం అప్రమత్తం



చేస్తున్నామని వివరించారు.జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా మరియు శాంతియుతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జనరల్ అబ్జర్వర్ కోరారు.ఈ పరిశీలనలో లో డిపివో రఘువరన్, ఎం సి ఎం సి నోడల్ అధికారి పి.నరేష్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడాకారులకు సహాయపడిన యువకుడు

### -పది రోజుల ట్రైనింగ్ కోసం వసతి నిర్వహణతో భోజన సౌకర్యాలు ఏర్పాటు

బీర్పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని తుంగూర్ గ్రామానికి చెందిన మ్యాడ శ్రీనివాస్ కబడ్డీ క్రీడాకారులకు అండగా నిలబడి సహాయ సహకారాలు అందించారు.రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో భాగంగా జగిత్యాల జిల్లా కబడ్డీ జట్టు క్రీడాకారులు వివిధ మండలాల , గ్రామాల నుండి కబడ్డీ ప్రాక్టీస్ కొరకు 15 మంది క్రీడాకారులు తుంగూర్ గ్రామానికి విచ్చేయగా వారిని సాదరంగా ఆహ్వానించి ప్రాక్టీస్కు కావలసిన సౌకర్యాలని కల్పించి వచ్చి 10 రోజుల పాటు పూర్తి భోజన ఏర్పాట్లతో పాటు క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సహాయపడ్డారు. తుంగూరు గ్రామానికి వచ్చిన క్రీడాకారులను ప్రోత్సహించడం చాలా సంతోషకరమని గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర స్థాయి క్రీడాకారులకు వసతి నిర్వహణ సౌకర్యాలు కల్పిస్తు యువతకు మరియు క్రీడాకారులకు ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న శ్రీనివాస్ ను తుంగూర్ గ్రామ.. ప్రజలు,యువకులు మరియు గ్రామంలోని తోటి క్రీడాకారులు అభినందించారు.

## ఐలేని మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న జిల్లా దావ వసంత సురేష్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ వంజరపల్లే గ్రామంలో బుధవారం రోజున జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఐలేని మల్లన్న స్వామి జాతర,బోనాల కార్యక్రమంలో పాల్గొని స్వామివారినికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నారు.వారి వెంట వంజిరిపల్లె మాజీ సర్పంచ్ చేకుంట రజిత గంగారాం,గ్రామ శాఖ అధ్యక్షులు మోత్కు తిరుపతి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పావునక్క రవి,పులి మల్లేశం గౌడ్ గడ్డం గంగారెడ్డి యాదవ సంఘం అధ్యక్షులు ఎక్కల్ దేవి ధర్మయ్య పోచంపల్లి శ్రీనివాస్ కుడుకల రాజేశం మోత్కు దశరథం,ఒగ్గు పూజారి రాజు, తిరుపతి గౌడ్ మోత్కు లింగారెడ్డి రజిత మహిళలు భక్తులు తదితరులు ఉన్నారు.

## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ గ్రామ పంచాయతీ ఎన్నికల పరిశీలనలో భాగంగాబుధవారం మూడవ విడత మొదటిరోజు నామినేషన్ ల స్వీకరణ జరుగుతున్న నేపథ్యంలో బుగ్గారం మండల కేంద్రంతో పాటు సిరికొండ, వెల్గొండ మరియు శేకల్ల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సదర్శించారు. అక్కడ నామినేషన్ ల ప్రక్రియ తీరును ఆన్లైన్ డేటా ఎంట్రీ నీ క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ ప్రక్రియ ను వేగవంతం గా జరుగుతున్నందుకు ఎంపిడివో ను మరియు ఆ కేంద్రాల ఆర్వో లు, పంచాయతీ సెక్రెటరీ లు మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అభినందించారు.ఈ కార్యక్రమం లో బుగ్గారం ఎంపిడివో సుమంత్, సంబధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల వార్త



## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో తుంగూరు యువతి సంచలనం

### కాంస్య పతకం సాధించిన శృతి

బీర్పూర్ ప్రభాతవార్త




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన గొల్ల పెల్లి శృతి సీనియర్స్ బ్లాక్ బెల్ట్ కుమితే ( ఫైట్ ) విభాగంలో కాంస్య పథకం సాధించిందని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం లోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో నవంబర్ 27,28,29,30 తేదీలలో ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో 28 వ జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించగా 21 రాష్ట్రాలకు చెందిన 800 మంది క్రీడాకారులు పాల్గొన్నరని అందులో ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ నుండి శృతి పాల్గొన్నట్టు తెలిపారు.కాంస్య పథకం సాధించిన క్రీడా కారిణి శృతి ని ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ ఆఫీసియల్ వసంత్ కుమార్, సీనియర్ కరాటే మాస్టర్ మర్రిపెల్లి లింగయ్య,అనంతుల కాంతారావులు, తుంగూరు గ్రామ ప్రజలు తదితరులు అభినందించారు.

## దివ్యాంగ విద్యార్థులను ఆదరించండి

### జిల్లా విద్యాధికారి రాము

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



దివ్యాంగ విద్యార్థులను ఆదరించాలని వారిని దేవుడిచ్చిన ప్రసాదంగా భావించాలని భారంగా భావించకూడదని జిల్లా విద్యాధికారి రాము అన్నారు స్థానిక భవితా కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ దివ్యాంగులను ప్రోత్సహించి శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడాలని వారన్నారు పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు మాట్లాడుతూ దివ్యాంగులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతి విభాగాల్లో ఎదగాలని దివ్యాంగుల దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని దివ్యాంగులను గౌరవించి వారి అవసరాలను తీర్చి సమాన హక్కులు కల్పించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు చేయాలని వారు అన్నారు ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల లోగెలుపొందిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఐ ఆర్ ఈ పి లు రాజేందర్ రాజబాబు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారుజగిత్యాల పట్టణంలో 12,28,29,30 వార్డులలో 53 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు,డ్రైనేజీ, బీటీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం అనునిత్యం కృషి చేస్తా..రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే మంచినీళ్ల బావి గాంధీనగర్ చల్గల్ వరకు బ్లాక్ స్పాట్ రోడ్డుకు కృషి చేయటం జరిగింది.చింత కుంట బతుకమ్మ ఘాట్,పార్కు అభివృద్ధి చేయటం జరిగింది.చింతకుంట స్మశాన వాటిక అభివృద్ధి చేయటం జరిగింది.

## సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

కరీంనగర్ స్పోర్ట్స్,(ప్రభాతవార్త):





కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ మండలంలో డిసెంబర్ 1 నుంచి 3 వరకు జరిగిన 69వ రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్ 14 రెజ్లింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో కరీంనగర్ సప్తగిరికాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు సత్తా చాటి పతకాలను కైవసం చేసుకున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ అంతటి శంకరయ్య ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. 58 కేజీల లోపు విభాగంలో బానోతు శృతి బంగారు పతకాన్ని కైవసం చేసుకొని 69వ జాతీయస్థాయి పాఠశాలల రెజ్లింగ్ పోటీలకు ఎంపికైందని పేర్కొన్నారు. 54 కేజీలలోపు విభాగంలో రాణించిన లియాన కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థినిలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముల్కూరి రాజేందర్, ఉపాధ్యాయుడు సీహెచ్ శ్రీనివాస్, వెస్లీ, తిరుపతి, రామారావు, గాజుల రవీందర్, మంజూర్ అలీ, ఉమ్లా నాయక్, సీహెచ్ గీతాదేవి, అన్నపూర్ణ, షబానా, స్వర్ణలత, పద్మజ, పద్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు, అభినందించారు.

## రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థులు

కరీంనగర్ రూరల్, (ప్రభాతవార్త):

విద్యార్థులకు వైజ్ఞానిక శాస్త్రం పట్ల అవగాహన కలిగించాలని, విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేయడానికి ఆసక్తిని ప్రదర్శిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కు చెందినటువంటి విద్యార్థులు ఇటీవల జరిగినటువంటి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లో జిల్లా స్థాయి ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి



ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.వైజ్ఞానిక శాస్త్రం చదవడం ద్వారా విద్యార్థులకు చాలా అవగాహన వస్తుందన్నారు.విద్యార్థులకు నిపుణులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తున్నామని అన్నారు. వైజ్ఞానిక శాస్త్రంలోని విషయాల పట్ల పరిశోధనాత్మకంగా ప్రత్యక్షంగా బోధించడం ద్వారా వారిలో దాగిన ప్రతిభను వెలికితీస్తున్నామని చెప్పారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి రాంమొండయ్య,జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, డిసిఇబి కార్యదర్శి భగవంత రావులు అభినందించారు.జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షి ంచారు.విజేతలందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ ఫ్యామిలీ ముందస్తు క్రిస్మస్ వేడుకలు

కరీంనగర్ రూరల్, (ప్రభాతవార్త):

పాస్టర్స్ ఫ్యామిలీ ముందస్తు క్రిస్మస్ వేడుకలు,బుధవారం కరీంనగర్ పట్టణంలోని ఇందిరా గార్డెన్ లో ఘనంగా నిర్వహించినట్లు కరీంనగర్ జిల్లా



పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు జాషువా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని 16 మండలాల నుండి పాస్టర్లు వారి కుటుంబాలతో వచ్చి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికుడిగా జోసఫ్ ప్రభాకర్ వరంగల్ నుంచి వచ్చి దైవ సందేశాన్ని అందించినట్లు పేర్కొన్నారు.ముఖ్య అతిథిగా డిసిసి అర్బన్ అధ్యక్షుడు అంజన్ కుమార్ వచ్చి క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేసినట్లు చెప్పారు. ఈ వేడుకల్లో జిల్లా కమిటీ కార్యవర్గం,సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు.

## భవిత కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..

తిమ్మాపూర్, (ప్రభాత వార్త) :

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ యం డి కాలనీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియం ఆవరణలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం రూపాయలు 7లక్షల తో నూతనంగా నిర్మించిన భవిత కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, దివ్యాంగుల కు మానసిక అభివృద్ధి కల్పించే ప్రభుత్వ విద్యా కేంద్రాలు భవిత కేంద్రాలు అన్నారు. ఈ కార్యక్రమం లోఅశ్విని తానాజీ వాకేడే, జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య,తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,, యంపిడిఓ రాజీవ్ మల్హోత్రా, యం ఈ ఓ శ్రీనివాస్, కృష్ణ కుమార్, డి ఈ, సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, ఆంజనేయులు, కృపా రాణి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,రవీందర్, ఐఈ ఆర్పీ లు గణేష్, పద్మ, సీఆర్పీలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



కరీంనగర్ వార్త

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం..

మానకొండూర్, (ప్రభాతవార్త) :

మండలంలోని భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచం దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



తాహ సిల్దార్ విజయ్ కుమార్, సీఐ సంజీవ్, ఎం ఈ ఓ మధుసూధన చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథిగా చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. పిల్లలు చేపట్టిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు ప్రధానోపాధ్యాయులు, పొన్నం జ్యోతి, జీవన్ రెడ్డి, ఉమారాణి, రాంప్రసాద్, లఖన్ బాబు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## దివ్యాంగులకు సేవ చేయడం అదృష్టం మండల విద్యాధికారి వి పావని

చిగురు మామిడి, (ప్రభాత వార్త):

దివ్యాంగులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని దివ్యాంగుల తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి వి పావని సూచించారు. మండల కేంద్రంలోని భవిత సెంటర్లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరై మాట్లాడారు. దివ్యాంగ పిల్లలు దైవంతో సమానమని అన్నారు. ముందుగా వారికి నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రబియా బసిరి, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ లావణ్య, ఐఈఆర్పి తిరుపతి, సి ఆర్ పి ఆంజనేయులు పాల్గొన్నారు.



## అసోసియేట్ ప్రొఫెసర్ జి ఎస్ అరుణ్ కుమార్ కు డాక్టరేట్

తిమ్మాపూర్, (ప్రభాత వార్త):



తిమ్మాపూర్ మండల కేంద్రంలోని వాగేశ్వరి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న జి ఎస్ అరుణ్ కుమార్ కు డాక్టరేట్ ప్రదానం చేశారు."డిజైన్ అండ్ ఎనాలిసిస్ ఆఫ్ సేఫ్టీ అసిస్టెన్స్ టు రెడ్యూస్ కాసాలిటీ ఎట్ కన్స్ట్రక్షన్ సైట్ యుసింగ్ మెషిన్ లెర్నింగ్" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ, పంజాబ్ నుండి డాక్టరేట్ అందించినట్లు కళాశాల జనరల్ సెక్రటరీ డా. జి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా. అజయ్ రాయ్, ఉత్తరాంచల్ యూనివర్సిటీ ప్రొఫెసర్స్ డా. అనిత గెహ్లాట్ మరియు డా. రాజేష్ సింగ్ ముగ్గురి పర్యవేక్షణలో ఈ పరిశోధన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వాగేశ్వరి కళాశాల అధ్యాపకుడు జి ఎస్ అరుణ్ కుమార్ ను కళాశాల జాయింట్ సెక్రటరీ డా. డి. శ్రీనివాస్ రెడ్డి గారు, మెంబెర్స్ ఆఫ్ ది సొసైటీ వి. వినోద్ , సిహెచ్. ప్రకాష్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ డా. సిహెచ్. శ్రీనివాస్, ఈసీఈ విభాగాధిపతి డా. ఏ. వెంకట్ రెడ్డి , వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు

# చేరికలు.. కూడికలతో.. హోరెత్తిస్తున్న స్థానిక ఎన్నికలు..


## నియోజకవర్గంలో అడ్డా బిఠాయించిన అధినేతలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య దేశంలో ప్రజల చేత ప్రత్యేక్షంగా ఎన్నికోబడే ఎన్నికలలో ఎంపి, ఎమ్మెల్యే ఎన్నికలలో డబ్బు ఉంటే అర్ధబలం గట్టెక్కినట్లే.. ఇక్కడ ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలైన గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలు వార్డు సభ్యుడు మొదలుకుని సర్పంచ్ వరకు ఎన్నిక కావలంటే సప్త సముద్రాలు ఎదురిదావల్సిందే. ఒక వార్డు మెంబర్‌గా గెలవడం, గ్రామాలలో అంత అషామాషీ కాదు సుమా..! కులం, మతం, వ్యక్తిత్వాలను గ్రామీణ ప్రజలు సుక్ష్మంగా పరిశీలించి అందులో అనిగిమనిగి బంగారు ఉంగరంలో రౌతు మాదిరిగా ఒదిగి ఉండే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు సభ్యులుగా, సర్పంచులుగా ప్రజలు ఆచితుచి ముందుకు అడుగులు వేసి ఎన్నుకుంటారంటే అతిశయోక్తి కాదు. ఇక్కడ అక్షరాల అదే జరుగుతుంది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిదిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని 108 గ్రామాలలో ఇప్పటికే మొదటి విడుతలో కమలాపూర్ మండలంలోని 24గ్రామపంచాయితీలలో కొత్తపల్లి గ్రామపంచాయితీ సర్పంచ్‌తో పాటు మొత్తం వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బుధవారం కమలాపూర్ మండల ఎన్నికల అధికారులు వెల్లడించారు. మిగత 23గ్రామపంచాయితీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు గుర్తులు కేటయించారు. దీనితో ఈ మండలంలో మొదటి విడుతగా ఈ నెల11వ తేదిన మండలంలో ఎన్నికలు జరుగనున్నాయి.

ఇది ఇలా ఉండగా.. నియొజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండాలలో బుధవారం నుండి నియోజకవర్గ ఎన్నికల అధికారి హుజురాబాద్ ఆర్డివో రమేష్‌బాబు ఆధ్వర్యంలో నాలుగు మండలాలలో మూడు విడుత ఈ నెల 17న జరుగనున్న ఎన్నికలకు బుధవారం నాడు మూడు విడుత నామినేషన్ పర్వం ప్రారంభమైంది. ఈ నామినేషన్లు నాలుగు మండలాల పరిధిలో మూడు రోజుల పాటు నామినేషన్లు స్వీకరించి, శుక్రవారం సాయంత్రంతో ముగుస్తుందని అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ పరంగా ఎన్నికల యంత్రాంగం ప్రజాస్వామ్య బద్ధంగా సజావుగా జరగడానికి ఏర్పాట్లు చేస్తుండగా హుజురాబాద్ నియోజకవార్గానికి సంబంధించిన బిజెపి ఎంపి ఈటల రాజేందర్, కమలాపూర్‌లో మకం వేసి, నియోజకవర్గంలోని 5మండలాల పరిధిలో అభ్యర్థుల ఎంపికలను నామినేషన్ల పర్వం ఇతర పార్టీల నుండి వచ్చే వారికి చేరికలు, కూడికలు సమన్వయం చేస్తుండగా హుజురాబాద్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి మకాం వేయగా, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచదర్జి ఓడితల ప్రణవ్ బాబు తన స్వగ్రామం సింగాపూర్ నివాసంలో ఉంటూ నిత్యం 5మండలాలలో సుడిగాలిలా పర్యటిస్తూ పార్టీల అభ్యర్థుల గెలుపు గుర్రాల కోసం కసరత్తులు చేస్తున్నారు. వీలైన చోట్ల కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన గ్రామ, మండల స్థాయి నేతలు వారికి రెబల్ అభ్యర్థుల బెడద ఎక్కువ కావడంతో చేసేదేమి లేక.. ఒక పార్టీ నుండి మకో పార్టీలోకి జంప్ జలానీలై ఉదయం భుజంపై ఉన్న ఒక రంగు కండువా సాయంత్రం, రాత్రయ్యే సరికి కండువాల రంగులో అనేక మారునపలు చోటు చేసుకుంటున్నాయి. నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో ఏ నాయకులు ఏ కండువాలు కప్పుకుంటున్నారో..? ఏ కండువాలను వదిలివస్తున్నారో..? గ్రామాలలో ప్రజలకు తెలియని సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు గెలుపు గుర్రాల అన్వేషణలో కూడికలు, చేరికలు జరుపుండడంతో ఆ పార్టీల హోరుతో గ్రామాలు హోరెత్తుతున్నాయి.





# హుజురాబాద్ మండలంలో.. దారి తప్పుతున్న ఎన్నికల నిబంధనలు..

## సిఐ కర్ణాకర్ జోక్యంతో సద్దుమనిగిన పెను సమస్య..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

భారత ఎన్నికల సంఘం నియమ, నిబంధనల మేరకు దేశం నలుమూలాల ఆయారాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికల కమీషనర్లకు ఆదేశాలు జరిచేయబడుతాయి. ఎన్నికల నియామవళికి లోబడి ప్రతి పౌరుడు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రభుత్వం అధికారం నియామవళిని తూచ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల కోడ్ ముగిసే వరకు నిక్కచ్చితంగా నిబంధనలు అమలు చేస్తూ ఉంటారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో కమలాపూర్ మండలం 3వ తేది బుధవారం నామినేషన్ల ఉప సంహరణ పర్వం ముగియగా.. హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికలకు మూడోవ దఫా నామినేషన్ల పర్వం బుధవారం ప్రారంభమైంది. ఈ ప్రక్రియలో భాగంగా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామపంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు చెల్పూర్, రాజపల్లి, రాంపూర్, శాలపల్లి-ఇందిరానగర్ నాలుగు గ్రామపంచాయితీలకు చెందిన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ కేంద్రంలో మూడు రోజుల పాటు నామినేషన్లు దాఖలు చేసుకుంటారు. ఇది ఇలా ఉండగా.. ఈ నాలుగు గ్రామపంచాయితీలలో ఒక గ్రామ పంచాయితీలో సర్పంచ్‌గా పోటి చేసే అభ్యర్థి ఎన్నికల నియమావళి ప్రకారంగా సమావేశాలు నిర్వహించాలన్న.. ర్యాలీలు తీయాలన్న.. అట్టహాసంగా డాంబికాన్ని ప్రదర్శించకోవాలన్న ఎన్నికల అధికారుల, సంబంధిత పోలీస్ శాఖ అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అవసరం. ఈ నిబంధన అనాధిగా వస్తున్న ఒక పంచాయితీకి చెందిన అభ్యర్థి వందలాది మందిని ఆ గ్రామపంచాయితీ పరిధిలోకి ఒక సమావేశ మందిరానికి పిలిపించుకుని, మాంసాహారాలు, పంచబక్ష పరమన్నాలు వారికి పెట్టి, మంది మార్బాలంతో ఎన్నికల్లో పోటి చేసే అభ్యర్థి పోటో ఉన్న బ్యానర్ చేత పట్టుకుని నినాదాలు చేస్తూ.. ఆరుబయటకు రాగానే అదే గ్రామపంచాయితీ పరిధిలోని కొంతమంది ఓటర్లు, జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు డివిజన్ పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో హుజురాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కర్ణాకర్ హుటాహుటిన పోలీస్ సిబ్బందిని ర్యాలీ జరుగుతున్న ప్రదేశానికి పంపించి, సంబంధిత పోటీ చేసే అభ్యర్థిని మందలించడంతో పెను ముప్పుగా మారే సమస్య సిఐ జోక్యంతో సద్దుమనిగిపోయింది. ఇది ఇలా ఉండగా.. ఎన్నికల నియామవళిని ఉల్లఘించి పోటీ చేసే అభ్యర్థులు పరిసర ప్రాంతాల నుండి సొమ్ములు చెల్లించి, మందిని పోగు చేసుకోవడం, సమీపాన ఉన్న బ్రాండి షాపులకు మందు తాగే బాబులకు చిట్టీలు రాసివ్వడం ఆ గ్రామపంచాయితీ పరిధిలో బుధవారం పెద్ద దుమారమే రేపింది. ఈ గ్రామపంచాయితీలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియామవళిని పాటించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత గ్రామ పంచాయితీ పరిధిలోని ఓటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ పంచాయితీ పరిధిలో 2021 అసెంబ్లీ ఉప ఎన్నికలో ఓటుకు 6వేల రూపాయలు పంపిణీ చేసినట్లుగానే ఈ పంచాయితీ పరిధిలో పంపిణీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ఆ పంచాయితీ పరిధిలోని ఓటర్లు ప్రభాతవార్తకు తెలిపారు. ఈ పంచాయితీపై జిల్లా ఎన్నికల అధికారులు, పోలీస్ అధికార యంత్రాంగం ఎన్నికలు ముగిసే దాక నజర్ వేసి, నజరానాలను అరికట్టి స్వేచ్ఛయుత వాతవారణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ గ్రామ ఓటర్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి, పోలీస్ కమీషనర్ గౌస్ అలంకు విజ్ఞప్తి చేస్తున్నారు. నామినేషన్ల ప్రక్రియను జిల్లా అబ్జర్వర్ బి వెంకటేష్, ఆయన బృందం చివరి క్షణంలో వచ్చి పరిశీలించారు.



# హుజూరాబాద్ వార్త

## బిసి లపై అగ్రవర్ణాల దాడి పట్ల నిరసన

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

స్థానిక ఎన్నికల్లో నామినేషన్ వేసిన బిసి అభ్యర్థి పై అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తి దాడి చేయడం పట్ల బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజాస్వామిక బిసి ఉద్యమ వేదిక, బిసి జేఏసి ఆధ్వర్యంలో




వేరువేరుగా నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం ఎల్లమ్మ గూడెం గ్రామంలో బిసి వర్గానికి చెందిన నాగలక్ష్మి అనే మహిళ సర్పంచ్ పదవి కోసం నామినేషన్ వేసిందన్నారు. ఆమెను నామినేషన్ ఉపసంహరించుకోవాలని ఒత్తిడి చేస్తూ అగ్రవర్ణానికి చెందిన సందీప్ రెడ్డి అనే వ్యక్తి అభ్యర్థి భర్త యాదగిరిని కిడ్నాప్ చేశాడని అన్నారు. ఆమె భర్త చేత మూత్రం తాగించాడని, ఇది అనాగరికమని అన్నారు. బాధ్యులైన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల కన్వీనర్ సాదుల రవీందర్, భీమోజు సదానందం, వేల్పుల ప్రభాకర్, గోస్కుల ముత్యం రాజు, ఎండి. ఖలీద్ హుస్సేన్, రాజేశ్వర రావు, చారి, సర్దార్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

**-- బిసి జేఏసి ఆధ్వర్యంలో...**

నల్గొండ జిల్లాలో బిసిలపై అగ్రవర్ణాల దాడిని నిరసిస్తూ బుధవారం హుజురాబాద్ బిసి జేఏసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా అగ్రవర్ణాల దాడిని ఖండించారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న, ఉప్పు శ్రీనివాస్, ఒడ్నాల ప్రభాకర్, కామని సమ్మయ్య, ఆళ్ళ కేశవులు, మాడుగుల ఓదెలు, రామ్ సారయ్య, మధుకర్, కందుల రవీందర్ గౌడ్, శ్రీకాంత్, టి. శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, సిహెచ్. సురేష్, కె. క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో శ్రీకాంతచారి వర్ధంతి వేడుకలు

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ ఉద్యమకారుడు, స్వర్గీయ శ్రీకాంతచారి వర్ధంతి వేడుకలు బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద విశ్వకర్మ మన్మయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమానికి శ్రీకాంతచారి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మనుమయ సంఘ అధ్యక్షులు నందగిరి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్, రాంపల్లి బిక్షపతి, వేమునూరు శ్రీనివాస్, చల్లూరి రఘు, బాణాల సత్యనారాయణ, రాంపల్లి శ్రీనివాస్, గుండారపు వీరాచారి, సదానందం, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# భవిత సెంటర్‌కు దివ్యాంగ విద్యార్థులు రెగ్యులర్‌గా హాజరు కావాలి

భవిత సెంటర్ లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
భవిత సెంటర్ కు దివ్యాంగ విద్యార్థులు రెగ్యులర్‌గా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల ఆవరణలో నిర్మించిన నూతన భవిత కేంద్రాన్ని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భవిత సెంటర్ లో రిజిస్టరైన విద్యార్థులు తప్పనిసరిగా సోమవారం నుంచి శుక్రవారం వరకు భవిత సెంటర్ కు రావాలని, వారం రోజులలో రెండు సార్లు విద్యార్థులకు ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందని, భవిత సెంటర్ లో దివ్యాంగ విద్యార్థుల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారు. భవిత సెంటర్ లో చదివే దివ్యాంగ విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం 5 వేల రూపాయల స్కాలర్ షిప్ అందించడం



జరుగుతుందని, దీనిని ప్రతి ఒక్క దివ్యాంగ విద్యార్థులకు అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, ఎంఈఓ సురేందర్ కుమార్ , ఎస్ఓ కవిత, ఐఆర్‌పిలు సంధ్యా రాణి, రజిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని జీర్ణించుకోలేకనే ఆరోపణలు,విమర్శలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:
రామగుండం అభివృద్ధిని జీర్ణించుకోలేకనే ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌పై ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. ప్రెస్‌భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాల బిఆర్ఎస్ గడీల పాలన అంతం చేసి, ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన రోజు సందర్భంగా రెండు సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో వెలుగులు నింపిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రామగుండం ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు బ్రహ్మ రథం పట్టిన రోజు అని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గం రూపు రేఖలు మారుస్తూ, చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఎన్నడూ అభివృద్ధిని చూడని కళ్ళు ఒక్కసారిగా ఈ ప్రాంత అభివృద్ధిని చూసి ఓర్వలేక మాట్లాడుతున్న మాటలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. గత పది సంవత్సరాలలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ప్రాంతాన్ని మిమ్మల్ని ఈ ప్రాంత ప్రజలు ఎప్పుడో మర్చిపోయారని, అందుకే ఓటు ద్వారా మీకు బుద్ధి చెప్పారని, మీరు చేసే విమర్శలకు అభివృద్దే సమాధానమని అన్నారు. ఈ ప్రాంతాన్ని ఒక వ్యాపార కేంద్రంగా, మెడికల్



హబ్ గా, ఇండస్ట్రియల్ ఏరియాగా, ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రతి డివిజన్లో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, ఓపెన్ డ్రైనేజీలు, ఎలక్ట్రికల్ పోల్స్, హైమాస్ట్ సెంట్రల్ లైటింగ్ అనేక మౌలిక సదుపాయాలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. నేడు రామగుండం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ ఉంటుంని, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ సాగంటి శంకర్, డివిజన్ అధ్యక్షులు మార్క రాజు, దేవనపల్లి చక్రపాణి మల్లారెడ్డి తిరుపతిరెడ్డి, అనుము రాములు, మెరుగు రాజేష్, దశరథం గౌడ్, కొమ్ము ఓదెలు, మోతుకు అవినాష్, పరకాల ప్రశాంత్ గౌడ్, గౌస్ బాష, సోషల్ మీడియా ఇన్చార్జి మేకల అజయ్, బూర్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్‌ను కలిసి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం

ఆలయ ఫౌండేషన్ నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతిని ఈ నెల 6న పెద్దపల్లి జిల్లా కేంద్రంతోపాటు మూడు మున్సిపాలిటీలు, 14 మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బండి ప్రకాష్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్ గౌడ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 6న వర్ధంతి కార్యక్రమాలు నిర్వహణకు అధికారులు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, మాజీ సర్పంచ్ జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో, మిట్టపల్లి రాజేందర్ కుమార్, సభ్యులు, ఈర్ల శ్రీనివాస్, గడమల్ల రాకేష్ జుంజుపల్లి ఉమేష్ తదితరులున్నారు. ఇటీవల పదోన్నతిపై జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా నియమిత్కులెన బండి ప్రకాష్‌ను డిస్ట్రిక్ట్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మండలంలో పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ

**తొలి రోజు 31 సర్పంచ్, 84 వార్డు సభ్యుల నామినేషన్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త
గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలలో భాగంగా మూడవ విడతలో సుల్తానాబాద్ మండలంలో ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు గాను తొలిరోజు మండల పరిధిలో సర్పంచ్ పదవికి 31, వార్డు సభ్యులకు 84 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అల్లీపూర్ 1, భూపతి పూర్1 . చిన్న బొంకూరు 1 , దేవునిపల్లి 2, దుబ్బపల్లి 2, గర్రెపల్లి 1, గొల్లపల్లి 1, ఇత్రాజ్ పల్లి2 , కదంబాపూర్ 1, కాట్నాపల్లి 2, మియాపూర్ 1, నారాయణరావు పల్లి 1, నర్సయ్య పల్లి 1, నీరుకుళ్ల 6, రేగడి మద్దికుంట 4, సుద్దాల 3, తొగర్రాయి 1 లతో పాటు 27 గ్రామపంచాయతీలలో 84 వార్డు సభ్యులకు నామినేషన్ దాఖలు చేశారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘ టన జరగకుండా పోలీసులు నామి నేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.



## పెద్దపల్లి వార్త

# కలెక్టర్‌ను కలిసిన అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్ నాయకులు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంతో పాటు రామగుండం కార్పొరేషన్, మూడు మున్సిపాలిటీలు, 14 మండల కేంద్రాలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని డిసెంబర్ 6న రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించాలని కోరుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు విజ్ఞప్తి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బండి ప్రకాష్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్ గౌడ్‌ను కూడా కలిసిన వారు.. జిల్లా వ్యాప్తంగా అధికారికంగా వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.కలెక్టర్‌ను కలిసిన వారిలో ఎస్సీ–ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ఆలయ ఫౌండేషన్ అదనపు సిఈఓ మిట్టపల్లి రాజేందర్ కుమార్, ఈర్ల శ్రీనివాస్, గడమల్ల రాకేష్, జుంజుపల్లి ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బండి ప్రకాష్‌కు శుభాకాంక్షలు**

**డివిఎంసీ సభ్యుడు బొంకూరి మధు సన్మానం**

ఇటీవల పదోన్నతి పొంది పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా నియమితులైన బండి ప్రకాష్‌ను డివిఎంసీ సభ్యుడు బొంకూరి మధు బుధవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన్ నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, ఆలయ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి ఫారెస్ట్ డెవలప్మెంట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆవిర్భావం

గోదావరిఖని, ప్రభాతవార్త:
సింగరేణి వ్యాప్తంగా ఫారెస్ట్ టెండర్లు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లకు గత కొంతకాలంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు నూతనంగా "సింగరేణి ఫారెస్ట్ డెవలప్మెంట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్" పేరుతో యూనియన్ ఏర్పాటైంది. రిజిస్ట్రేషన్ నంబర్ 762/2025తో నమోదైన ఈ యూనియన్ తొలి జనరల్ బాడీ సమావేశం బుధవారం గోదావరిఖనిలో జరిగింది. సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్‌ను యూనియన్ గౌరవాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం యూనియన్ పదవుల కోసం నిర్వహించిన ఎన్నికల్లో ఈ క్రింది నాయకత్వాన్ని ఎన్నుకున్నట్లు యూనియన్ ప్రకటించింది.అధ్యక్షుడు గా సుంకర విజయకుమార్,ప్రధాన కార్యదర్శిగా సాదినేని సదానందం, ఉపాధ్యక్షులుగా మారుతి శ్రీనివాసరావు, గుడి నారాయణ రెడ్డి, అన్నం రమేష్‌కొశాధికారి గా పిట్టల శివకృచ్ఛీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఎస్.కె. జాన్మాన్‌సెక్రటరీలు గా ఏ. ప్రభాకర్ రెడ్డి, ఎం. శ్రీనివాస్, వి. రమేశ్ రావుజాయింట్ సెక్రటరీలుగా వి. అంజయ్య, కళాధర్ రెడ్డి, ఎం. సుధాకర్, ఎస్. రాజన్యలహాదారు గా వంగ వీరస్వామి...ఈ సమావేశంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల ఫారెస్ట్ కాంట్రాక్టర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా అమ్మవారి నగర సంకీర్తన

## ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయము తృతీయ వారిషికోత్సవం సందర్భంగా బుధవారం నిర్వహించిన నగర సంకీర్తన అంగరంగ వైభవంగా జరిగింది జ్ఞాన సరస్వతి ఆలయం నుండి నగర సంకీర్తన మొదలై ఎన్టీఆర్ చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా హనుమాన్ దేవాలయం మీదుగా జ్ఞాన సరస్వతి ఆలయానికి పురవీధుల గుండా చేరింది ఈ సందర్భంగా ఎన్టీఆర్ చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా వద్ద పలు పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల గీత విద్యాలయం శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆర్నకొండ లోని అక్షయ



పాఠశాల విద్యానికేతన్ ఆకాష్ పబ్లిక్ స్కూల్ రామడుగు మండలంలోని గోపాల్ రావు పేటలోని శ్రీ ప్రగతి పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఆకట్టుకున్నాయి జాన్సన్ గ్లోబల్ విద్యార్థిని శార్వాణి ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వారి దాండియా కోలాటం ఆటపాటలతో అమ్మవారి పాటల నామస్మరణతో పురవీధులగుంట నగర సంకీర్తన కొనసాగగా అశేష భక్తులు అమ్మవారిని దర్శించుకొని తరించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ లు భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు అనంతరం ఆలయంలో అన్నప్రసాద వితరణ నిర్వహించగా అశేష భక్తులు పాల్గొని స్వీకరించారు ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనంద్ రెడ్డి తిప్పర్తి శ్రీనివాస్ తమ్మాడి కనకరాజు మేడిశంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల తల్లిదండ్రులు మనో ధైర్యాన్ని కలిగి ఉండాలి

చొప్పదండి ప్రభాతవార్త

దివ్యాంగుల తల్లిదండ్రులు మనోధైర్యాన్ని మననిబరాన్ని కలిగి ఉండాలని మండల విద్యాధికారి పి మోహన్ మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు అన్నారు ఈ మేరకు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా భవిత కేంద్రంలో దివ్యాంగులకు క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేసిన అనంతరం వారు మాట్లాడారు ప్రభుత్వం దివ్యాంగుల కోసం చేపడుతున్న వసతులను వినియోగించుకోవాలని కోరారు వారికి మేమున్నామని భరోసాను కల్పించాలని సూచించారు దివ్యాంగుల కోటాలో ఉద్యోగాలు కూడా సంపాదించే అవకాశం ఉందని తల్లిదండ్రులు వారిని చిన్నచూపు చూడవద్దని కోరారు జిల్లా కలెక్టర్ వీరి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు పలువురు తల్లిదండ్రులు సదరం సర్టిఫికెట్ ఉన్న ఇప్పటివరకు వికలాంగులకు పింఛన్లు రావడంలేదని తెలపడంతో మండల విద్యాధికారి మున్సిపల్ కమిషనర్ స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తామని తెలిపారు ఈ సందర్భంగా భవిత కేంద్రంలో ఉపాధ్యాయులుగా విద్యను అందిస్తున్న వారి సేవలను అధికారులు



తల్లిదండ్రుల సంఘం ప్రశంసించారు ఈ సందర్భంగా భవిత ఉపాధ్యాయులు పెద్ది శ్రీనివాస్ కట్టెకోల పద్మ సహాయకురాలు అనుమండ్ల లత లను స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జలీల్ పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జలీల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, రామస్వామి రుక్మాపూర్ పాఠశాల జూనియర్ సహాయకులు ఉదయ్ సిఆర్పిలు అశోక్ శ్రీనివాస్ ఎంఐసి దుర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఏకగ్రీవంగా ఎన్నికైన న్యాయవాది రామగిరి శ్రీనివాస్

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామపంచాయతీ ఐదవ వార్డు సభ్యునిగా ప్రముఖ న్యాయవాది సీనియర్ బిజెపి నాయకులు రామగిరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అలాగే కాట్నపల్లిలోని రెండో వార్డు ఏడవ వార్డు సభ్యులుగా కట్టెకోల మాధవి దుర్గం జ్యోతి లు కూడా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు. రామగిరి శ్రీనివాస్ ఉప సర్పంచ్ బరిలో ఉన్నట్లు సమాచారం.

## బాధితులకు ఎన్ఆర్ఐ అసోసియేషన్ సహాయం

**మల్యాల, ప్రభాతవార్త** కొండగట్టులో జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన బాధితులకు బుధవారం ముత్యంపేటకు చెందిన ఎన్ఆర్ఐ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో ముత్యంపేట ఎన్నారై వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మర్రి మల్లేశం, సామల సతీష్ ,,బాలె వంశీకృష్ణ పంజాల మహేష్, పులి అంజయ్య పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న శ్రీ ప్రగతి విద్యార్థుల నృత్య ప్రదర్శన

రామడుగు ప్రభాతవార్త



మండల పరిధిలోని గోపాల్ రావు పేట గ్రామంలోని శ్రీ ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది ఈమెరకు విద్యార్థులు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో తృతీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన నగర సంకీర్తన లో వారు పాల్గొని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నృత్య ప్రదర్శన నిర్వహించారు ఈ ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాధాకృష్ణ పాలకవర్గ సభ్యులు అట్లా శ్రీనివాస్ రెడ్డి డాన్స్ మాస్టర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు





## ఐదు వార్డుల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన కమలనాథులు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలో రెండో విడత జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కమలనాథులు ఖాతా తెరిచారు, మండలంలోని మూడు గ్రామాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులు వార్డు స్థానాలలో నిలిచారు, లంబాడి పెల్లి లో పత్రి కోటేష్, మాధవనేని నీరజ నరేందర్, కట్ల జ్యోతి, తక్కలపల్లిలో కందుల వినోద్ , మేడంపల్లిలో పోరెడ్డి రంజిత్ లు ఏకగ్రీవం అయ్యారు, ఈ సందర్భంగా మల్యాల మండలం బిజెపి అధ్యక్షుడు గాజుల మల్లేశం మాట్లాడుతూ, పంచాయతీలే పట్టుకొమ్మలు కాగా కేంద్ర సహాయ మంత్రి సంజయ్ పిలుపుమేరకు, కేంద్రంలో మోడీ ప్రభుత్వం ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని ఏకగ్రీవం వైపు మొగ్గు చూపారని అన్నారు, పల్లెల్లో బిజెపికి ఎంతో ఆదరణ ఉందని, పంచాయతీలలో పట్టు సాధించేందుకు అభ్యర్థులను ఏకగ్రీవంకు కృషి చేస్తున్నట్లు తెలిపారు, ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు అధిక స్థానాల్లో విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు, కాగా, ఏకగ్రీవంగా ఎన్నికైన బిజెపి కి చెందిన వార్డు సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

## రక్తదానం చేసిన కొల్లూరి జితేందర్

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి లయన్స్ క్లబ్ భ్యులు, రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్ రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు ఎల్ . తిరుపతి రెడ్డి అనే పేషెంట్‌కి ప్రతిమ హాస్పిటల్ నగునూర్‌లో అత్యవసర పరిస్థితుల్లో సర్జరీ నిమిత్తం రక్త దానం చేయడం జరిగింది. రక్త దానం చేయడం ఇది 10వ సారి అని తెలిపారు. ఈ సందర్భంగా రక్త దానం చేసిన జితేందర్ ను క్లబ్ సభ్యులు ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద గోపికృష్ణ ఆవు నూరి కృష్ణంరాజు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలో సత్తాచాటిన సరస్వతి విద్యార్థి

రామడుగు ప్రభాతవార్త

విద్యార్థుల్లో కృతజ్ఞత, సమానత్వ భావనలు పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రజ్ఞా వికాస్, వికాస తరంగిణి ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం రేకుర్తి కోటా జూనియర్ కాలేజీలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో రామడుగు మండలం సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి సత్తా చాటినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. వ్యాసరచన పోటీలో పదో తరగతి విద్యార్థి నిట్టు సంజన ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. కాగా స్కూల్ కరస్పాండెంట్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, సోషల్ టీచర్ సంపత్ విద్యార్థిని అభినందించారు.



# వేములవాడ వార్త

## ఎన్నికల్లో విభేదాలు సృష్టించవద్దు

### చందుర్తి ఎస్సై రమేష్

చందుర్తి- ప్రభాతవార్త



ఎన్నికల్లో విభేదాలు సృష్టించకుండా,శాంతియుత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు జరిగేలా సహకరించాలని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు, చందుర్తి మండలం ఆశీరెడ్డి పల్లె, అనంత పల్లె గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై బుధవారం గ్రామస్తులకు అవ గాహన సదస్సు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మా ట్లాడుతూ ప్రశాంతత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు జరిగేందుకు గ్రామస్తులందరూ సహకరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో పార్టీలను కించపరిచే విధంగా పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు, మద్యం,డబ్బు పంపిన పై నిగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రలోభాలకు లొంగకుండా నచ్చిన వారికి ఓటు వేయాలన్నారు, గ్రామాల్లో విభేదాలు సృష్టించవద్దన్నారు, ఎన్నికలవేళ గ్రామాల్లో ఏమైనా అల్లర్లు, ఘర్షణలు జరుగుతే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎన్నికల నియమావళి అటిష్టంగా అమల ఎందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హిందూ దేవుళ్లపై ముఖ్యమంత్రి మాటలు సిగ్గు చేటు

### - రేవంత్ రెడ్డి మాటలను ఖండించిన బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త:



హిందూ దేవుళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు సిగ్గు చేటని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఎన్ని పూజలు చేసిన పాపం పోదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కపట నాటకాలకు కొద్ది రోజుల్లోనే కాలం చెల్లుతుందన్నారు. దైవం పట్ల వ్యంగంగా మాట్లాడినందుకు కర్మ ఫలితం అనుభవించక తప్పదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలున్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ , ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈనాటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జగిత్యాల జిల్లా నీటి పారుదల శాఖ ఉద్యోగులు పాల్గొని టిఎన్జీవో జగిత్యాల జిల్లా సంఘం యొక్క సభ్యత్వం తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ టీఎన్జీవోల సంఘం ఎప్పుడు ఉద్యోగుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నదని పెండింగ్ డీఏలు, ఉద్యోగుల హెల్త్ స్కీం, నూతన పిఆర్సి, సిపిఎస్ రద్దు వంటి అంశాలపై రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వం తో చర్చించి పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా నాయకులు రాములు, మధుకర్, సునీత్ కుమార్, మల్లయ్య, జనార్ధన్, రాజశేఖర్, నగేష్, అజీమ్, గణేష్, వాసీమ్ అహ్మద్, రహీం, వెంకటేష్, సత్తయ్య, గంగాధర్, విజయ్ కుమార్, సునీత, సుమీరా పర్వీన్, సంధ్య, సుజాత, కవిత, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బరిలో 64 మంది అభ్యర్థులు ముగిసిన నామినేషన్‌ల ఉపసంహరణ

చందుర్తి, డిసెంబరు 3 ప్రభాతవార్త

చందుర్తి మండలంలో మొదటి విడతలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల ఉపసంహరణ పర్వం బుధవారం సాయంత్రం తో ముగిసింది. చందుర్తి మండలంలో 19 గ్రామ పంచాయతీలో 86 మంది నామినేషన్లు వేయగా 22 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా 64 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు.29 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు 145 వార్డుల్లో 347 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరికి ఆయా గ్రామాల రిటర్నింగ్ అధికారులు గుర్తులను కేటాయించారు. మండలంలోని 13 గ్రామాల్లో 29 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు. మిగతా చోట్ల పోటీ నెలకొంది. కొన్ని గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులను ఉపసంహరణ చేసేందుకు ప్రయత్నించగా స్విచ్ ఆఫ్ చేసి సమయం ముగిసిన తర్వాత గ్రామానికి చేరుకున్నారు.

## కొనరావుపేటలో భారీగా సర్పంచులు వార్డు సభ్యులు

కోనరావుపేట ప్రభాతవార్త:




కోనరావుపేట మండలంలో 28 గ్రామపంచాయతీలు ఉండగా రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవ సర్పంచులు గా ఎన్నికయ్యారు. కమ్మరిపేట తండా మాలోతు మంజుల, ఊరు తండా ఇస్లావత్ మంజుల ఏకగ్రీవ సర్పంచుల తో పాటు వార్డ్ సభ్యులు కూడా ఏకగ్రీవమయ్యాయి. బాగా మిగిలిన 26 గ్రామపంచాయతీ స్థానాలకు 122 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కోనరావుపేటలో 238 వార్డు స్థానాలు ఉండగా ఇందులో 92 వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన 146 వార్డు స్థానాలకు 459 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరందరికీ బుధవారం సాయంత్రం వరకు గుర్తులు కేటాయించారు.

## పనులు వేగంగా, నాణ్యతగా పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ అరుణశ్రీ ఆదేశాలు

**గోదావరిఖని,ప్రభాతవార్త:**రామగుండం నగర పాలక సంస్థ హద్దుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా, అత్యుత్తమ నాణ్యతతో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ స్పష్టం చేశారు. ఎన్ఎంసీ కార్యాలయంలో కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె కీలక సూచనలు చేశారు.టెండర్ పొందిన పనులు గడువులోగా పూర్తి కావాలని ఆమె ఆదేశించారు. పనుల్లో ఏవైనా అంతరాయాలు ఎదురైనా, వాటిని తన దృష్టికి వెంటనే తీసుకురావాలని కాంట్రాక్టర్లకు సూచించారు.సమయానికి పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్‌తో పాటు పలువురు మున్సిపల్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జిగా మేకల అజయ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

కాంగ్రెస్ యైటింక్లయిన్‌కాలనీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జిగా మేకల అజయ్ నియమితులయ్యారు. బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆయనకు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తనను నియమించేందుకు సహకరించిన మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజి రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్‌కు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధులికట్ట సతీష్‌కు మేకల అజయ్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన సాయశక్తుల పని చేస్తానని అన్నారు.



## ఏడు జీపీలు ఏకగ్రీవం

### 3 గ్రామాల్లో ఎన్నికలు, 52 వార్డు సభ్యులు ఏకగ్రీవం

రుద్రంగి, డిసెంబర్ 3:

రుద్రంగి మండలంలో పలు తండాలు తమ పంచాయతీ పాలకవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ తీర్మానించుకున్న విషయం తెలిసిందే. రుద్రంగిమండలంలో మొత్తం 10 గ్రామపంచాయితీలు ఉండగా 7 గ్రామపంచాయతీ సర్పంచ్ సహా పాలకవర్గం అంతా ఏకగ్రీవం అయ్యాయి. సర్పంచ్ తండా, బడి తండా,రూప్లానాయక్ తండా, అడ్డా బోర్ తండా, వీరునితండా, గైదిగుట్టతండా, రూప్లానాయక్ గ్రామపంచాయితీలు పోటీరహితంగా పాలకవర్గ సభ్యులను గ్రామస్తులుఏకగ్రీవం చేసుకున్నారు. 7 గ్రామపంచాయతీల పాటు మానాల 3, దేగావతండాలో 1 వార్డుకు ఒకటే నామినేషన్ రావడంతో 52 వార్డులు ఏకగ్రీవంఅయ్యాయి.

## కాంగ్రెస్ ఖాతాలోకి ఏకగ్రీవం

ఊరుతండా సర్పంచ్‌గా

### ఇస్లావత్ మంజుల ఏకగ్రీవం

కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త;



సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖాతా లో ఏకగ్రీవం వచ్చి చేరింది. కోనరావుపేట మండలం ఊరుతండా గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం అయింది. ఇస్లావత్ మంజుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయగా మిగతా అభ్యర్థులు పోటీ నుండి ఉపసంహరించుకోగా మంజుల ఏకగ్రీవంగా ఎన్నికైంది. తండాలు గ్రామపంచాయతీలుగా ఏర్పడిన నుండి ఇది రెండవసారి ఏకగ్రీవం కావటం విశేషం. ఎన్నికైన మంజులకు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషాలు , చేపూరి గంగాధర్లు అభినందించారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థి మంజుల మాట్లాడుతూ.. ఎన్నికకు సహకరించి మద్దతు ప్రకటించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. తన బాధ్యతగా తండా అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

### -ఎస్సై ప్రశాంత్ రెడ్డి

కొనరావుపేట ప్రభాతవార్త

శాంతియుత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు జరిగేలా సహకరించాలని , శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కొనరావుపేట ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి అన్నారు, కొనరావుపేట మండల కేంద్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై గ్రామస్తులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రశాంతత వాతావరణంలో పంచా యతీ ఎన్నికలు జరిగేందుకు గ్రామస్తులందరూ సహకరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో పార్టీలను కించపరిచే విధంగా పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు, మద్యం,డబ్బు పంపిన పై నిగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రలోభాలకు లొంగకుండా నచ్చిన వారికి ఓటు వేయాలన్నారు, గ్రామాల్లో విభేదాలు సృష్టించవద్దన్నారు, ఎన్నికలవేళ గ్రామాల్లో ఏమైనా అల్లర్లు, ఘర్షణలు జరుగుతే పోలీసులకు సమాచారం అందించి 100 కు డయల్ చేయాల న్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# యేసుక్రీస్తు జన్మ పవిత్రమైనది

## టీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్

మంథని ప్రభాతవార్త:

యేసుక్రీస్తు జన్మ అత్యంత పవిత్రమైనదని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు. బుధవారం మంథని మండలం సిరిపురం గ్రామ సెనగోగు ప్రార్ధన మందిరంలో మంథని మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఎంఎంయూపీఎఫ్) ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సంతోషం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సహ పంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాంపెల్లి దాస్, జాన్ పాల్, ఎంఎంయుపిఎఫ్ అధ్యక్షులు కలువల సామెల్, ప్రధాన కార్యదర్శి సుందిళ్ల



అబ్రహం, ఉపాధ్యక్షులు ఆరుమల్ల ఎలీషా, సహాయ కార్యదర్శి అక్కపాక జోసెఫ్, కోశాధికారి మంథని మార్కు, కార్యనిర్వాహక సభ్యులు దూడ మహేష్, అజ్మీరా దయరాజు, నిట్టూరి సత్కీర్తి, బడికెల సాత్విక్, కన్నూరి కృపావరం, వడ్ల డేవిడ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మంథని మండలంలో మూడు పంచాయతీలు ఏకగ్రీవం

మంథని ప్రభాతవార్త:







గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా బుధవారం నామి నేషన్ల ఉపసం హ రణ అనంతరం మండలంలో మూడు గ్రామపం చాయతీలో సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలం లోని నాగారం సర్పంచుగా బెల్లంకొండ శ్రీదేవి, తోట గోపయ్య పల్లె సర్పంచిగా దొబ్బల రమేష్, మైదుపల్లి సర్పంచిగా పంతంగి లక్ష్మ ణ్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. వీరికి పోటీగా నామినేషన్ వేసిన వాళ్లంతా విత్ డ్రా చేసుకున్నారు.

## సూరయ్య పల్లె గ్రామ ఎనిమిదో వార్డు ఏకగ్రీవం

మంథని ప్రభాతవార్త:



మంథని మండలం సూరయ్య పల్లె గ్రామపంచాయతీ 8వ వార్డు సభ్యురాలుగా సుచిత వరుణ్ గౌడ్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. బుధ వారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం సూర య్య పల్లె గ్రామపంచాయతీ ఎని మిదో వార్డు నుండి నామినేషన్ వేసిన వారు ఉపసంహరించు కోవడంతో ఒకే నామినేషన్ మిగలడంతో సుచిత వరుణ్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నం దుకు గ్రామ ప్రజలకు సహకరించి నందుకు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## విత్ డ్రా అనంతరం బరిలో 58 మంది సర్పంచ్ అభ్యర్థులు

### -270 వార్డు మెంబర్ అభ్యర్థులు

ముత్తారం, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల విత్ డ్రా అనంతరం 58 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలిచినట్లు ఎంపిడిఓ సురేష్ తెలిపారు. మొత్తం 15 సర్పంచ్ స్థానాలకు 89 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో నుంచి 31 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 58 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. అదేవిధంగా 118 వార్డు మెంబర్ స్థానాలకు 311 మంది నామినేషన్లు వేశారు. వీరిలో 41 మంది తమ నామినేషన్లను విత్ డ్రా చేసుకోగా, 270 మంది వార్డు సభ్యులు బరిలో ఉన్నట్లు ఎంపిడిఓ తెలిపారు.

## గుర్తుల కోసం రాత్రి 8 వరకు పడిగాపులు

మంథని రూరల్ ప్రభాతవార్త;




గ్రామపంచాయతీ నామినేషన్ల ఉపసంహరణ అనంతరం బరిలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు కేటాయించడంలో ఎన్నికల అధికారులు తాత్సారం చేయడంతో రాత్రి 8 గంటల వరకు కూడా గుర్తులు కేటాయించలేదు. మండలం లోని గద్దలపల్లి క్లస్టర్ లో సర్పంచ్ వార్డు మెంబెర్ గుర్తుల కొరకు మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8గంటల వరకు అభ్యర్థులు పాటిగాపులు కాసారు.

## మంథని మండలంలో 130 సర్పంచ్ మంది అభ్యర్థులు పోటీ

మంథని రూరల్ ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ అనంతరం సర్పంచ్ బరిలో 130 ముందు అభ్యర్థులు బరిలో ఉన్నారు. మండలంలోని 35 గ్రామ పంచాయతీల గాను నాగారం తోట గోపయ్య పల్లి, మైదిపల్లి గ్రామపంచాయతీ సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మిగిలిన 32 గ్రామపంచాయతీలో గాను 130 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. 35 గ్రామ పంచాయతీల గాను 282 వార్డు సభ్యులు ఉండగా 78 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారని ఎన్నికల అధికారిలు తెలిపారు.

## పట్టుదలతో ముందుకెళ్లాలి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

దివ్యాంగు లు వికలత్వ భావనతో ఉండరాదని ఆత్మస్థైర్యం, పట్టుదలతో ముందుకెళ్లాలని రామగుండం నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని మెప్మా ఆద్వర్యంలో బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందడానికి మహిళా స్వశక్తి సంఘాల తరహాలో దివ్యాంగులు సంఘాలుగా ఏర్పడాలని అన్నారు. ఐదుగురు దివ్యాంగులు కలిసి ఒక స్వయం సహాయక సంఘం గా ఏర్పడాలని అన్నారు రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఈ తరహా 12 వికలాంగుల సంఘాలు చురుగ్గా పని చేస్తున్నాయని అన్నారు



# మంథని వార్త

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓడేడు మాజీ ఎంపిటిసి

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఓడేడు మాజీ ఎంపిటిసి శీలం తిరుపతి బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావుతోపాటు పలువురు నాయకులున్నారు.

## పారుపల్లి పెద్ద చెరువును పరిశీలించిన అధికారులు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని పారుపల్లి పెద్ద చెరువును అదనపు కలెక్టర్ డి.వేణు, అధికారులు బుధవారం పరిశీలించారు. సుప్రీం కోర్టు ఆదేశాలు మేరకు నీటి విస్తీర్ణం ఎక్కువగా ఉన్న చెరువులను పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి, పక్షులకు, పశువులకు, జంతువులకు ఆవాస యోగ్యంగా ఉండేందుకు పెద్ద చెరువును పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ముత్తారం మండలం పారుపల్లి చెరువును పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఇతోపాటు డిఎఫ్ఓ శివయ్య, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎఓ అనూష, పలు శాఖల అధికారులున్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌ను సన్మానించిన గ్రామస్తులు

మంథని ప్రభాతవార్త;

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా బుధవారం జరిగిన నామినేషన్ ఉపసంహరణ అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన నాగారం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి లను నాగారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. నామినేషన్ ఉపసంహరణ అనంతరం ఒకే నామినేషన్ మిగలడం తో బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణరెడ్డి ని సర్పంచ్ గా ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి లను నాగారం గ్రామ మాజీ సర్పంచ్ రామ్ రాజశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, నాయకులు ఇందారపు అనిల్, కిరణ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ భాస్కర్ రెడ్డి తోపాటు పలువురు పాల్గొన్నారు.



## శ్రీకాంతాచారికి ఘన నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఆత్మబలిదానం చేసిన తెలంగాణ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి 16 వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీకాంత్ చారి విగ్రహానికి గొల్లపెల్లి పట్టణ గాయత్రి మాత విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పోలకల రాజగణేశ్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే మన ఉద్యోగాలు మన నీరు మన సంపద మనకు వస్తాయన్న ఉద్దేశంతో విద్యార్థి దశ నుండే తెలంగాణ ఉద్యమానికి ఆకర్షితుడై చురుకుగా పాల్గొన్నాడన్నారు. తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేయడానికి.. తన శరీరాన్ని ఒక సమిధలా చేసి ఆత్మార్పణం చేసిన కాసోజు శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చిరకాలం నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి దేవరకొండ కర్ణాకర్, కోశాధికారి ఎదులాపురం భాస్కర చారి ,గౌరవాధ్యక్షులు తాడూరు సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు శ్రీ కోటి భూమయ్య, సభ్యులు ఎదులాపురం లక్ష్మణ చారి, సజ్జనపు అశోక్, రాగి రాజేంద్రప్రసాద్, దుంపేటి శ్రీనివాస్, శ్రీ కోటి నీలకంఠం, మారుపాక రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొంగ మల్లన్న జాతర

### -స్వామిని దర్శించుకున్న డిప్యూటీ కలెక్టర్ హరిణి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా మూడవ వారం బుధవారం సందర్భంగా భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారిని డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ కన్నం హరిణి దర్శించుకున్నారు. ఆలయ పూజారులు పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం సుమారు 17 వేల మంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు. వివిధ సేవా టికెట్ల ద్వారా 79 వేల రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో విక్రం గౌడ్, ఫౌండర్ ట్రస్టీ కొండూరు శాంతయ్య తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియా హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

డిసెంబర్ 7న రామగుండం-1 లో ఏర్పాటు.

గోదావరిఖని ,ప్రభాతవార్త:

సింగరేణి ముఖ్య వైద్యాధికారి ఆదేశాల మేరకు డిసెంబర్ 7 (ఆదివారం)న రామగుండం-1 ఏరియా హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఆర్‌జి-1 ప్రజా సంబంధాల విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. హైదరాబాద్ కేర్ హాస్పిటల్ నుంచి ,కార్డియాలజీ,న్యూరాలజీ, యూరాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీవిభాగాలకు చెందిన స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొని ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించనున్నారు.

## ప్రారంభమైన మూడవ విడత నామినేషన్లు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడవ విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. గొల్లపల్లి మండలంలో 27 సర్పంచులు, 246 వార్డు సభ్యులకు గాను ఆరు క్లస్టర్లుగా విభజించి నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. నామినేషన్ల కేంద్రాల్లో ఉదయం నుండి నామినేషన్లు స్వీకరణ ప్రారంభించారు గొల్లపల్లి నామినేషన్ కేంద్ర లో 8 సర్పంచులు, 15 వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలు అయ్యాయి, చిల్వకోడూరు లో ఏడు సర్పంచులు, 9 వార్డు సభ్యులు, ఇబ్రహీం నగర్ లో నాలుగు సర్పంచ్లు, మూడు వార్డు సభ్యులు, రాఘవపట్నం లో ఏడు సర్పంచులు ,16 వార్డు సభ్యులు, వెనుగుమట్ల లో రెండు సర్పంచ్లు, 14 వార్డు సభ్యులకు ,తిరుమలపూర్ పరిధిలో 7 సర్పంచులు,12 వార్డు సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. తిరుమలాపూర్ లో రాత్రి వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. మండలం మొత్తం లో 35 సర్పంచులు,69 వార్డు సభ్యులు నామినేషన్లు దాఖలు చేసినట్టు అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ అధికారి నీలగిరి రవీంద్రరావు తెలిపారు. నామినేషన్ల కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తును సీఐ రామ నరసింహారెడ్డి పర్యవేక్షి ంచారు సిబ్బందికి పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలో సర్పంచులకు నల్ల నీరజ, తాడూరి నిర్మల, కట్ట శరన్య లు నామినేషన్లు దాఖలు చేశారు.

## శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ నూతన కమిటీ నియామకం

చొప్పదండి , ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయం నూతన కమిటీని నియామకం చేశారు ఆలయ చైర్మన్ గా పొన్నం రాజేష్ నియమించారు. గౌరవ అధ్యక్షులు గా వేంసాని రవిందర్ యాదవ్, గొల్లపల్లి శ్రవణ్ కుమార్ ,గౌరవ సభ్యులు గా నలుమాచు రామకృష్ణ ,బొడిగె వెంకటేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి చల్లా శివారెడ్డి ,ఉపాధ్యక్షులు గావెల్లి విజేందర్ రెడ్డి, కట్ట సత్యనారాయణ,బొడిగె వెంకన్న ,మరిమడ్ల రాజు కోశాధికారి గా అయిట్ల మల్లేశం,కార్యదర్శులు బత్తిని ప్రశాంత్, దుంపల జీవన్ ,ప్రచార కార్యదర్శిగా తాటి పెల్లి అభిలాష్ ముఖ్య సలహాదారులు గాసింహాచలం హరికృష్ణ , నోముల గోపాల్ రెడ్డికార్యవర్గ సభ్యులు గాఅనుమాండ్ల రాజశేఖర్ ,సైండ్ల రవి ,పిట్టల సురేష్ ,ఎడవెల్లి రాజిరెడ్డి, పిల్లి చందు లను నియమిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు నూతన పాలకవర్గం బాధ్యతలను రెండేళ్లపాటు నిర్వహించనున్నారు. నూతన పాలక వర్గ సభ్యులను స్థానిక అయ్యప్ప మాల ధారణ భక్తులు అభినందించారు.

## నవంబర్‌లో రామగుండం కమిషనరేట్ షీ టీమ్స్‌కు 68 పిటిషన్లు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

నవంబర్ నెలలో రామగుండం కమిషనరేట్ పరిధిలోని షీ టీమ్స్‌కు మొత్తం 68 ఫిర్యాదులు వచ్చాయని సిపి అంబర్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 15 పిటిషన్లు రామగుండం షీ టీం వాట్సప్ నెంబర్ ద్వారా రాగా, ప్రత్యక్షంగా షీ టీమ్స్‌కు 53 పిటిషన్లు వచ్చాయని తెలిపారు. 15 పిటిషన్లలో 4 ఎఫ్ఐఆర్, పెట్టి కేసులు 4, కౌన్సెలింగ్ నిర్వహించినవి 2 కేసుల, హెచ్చరించి వదిలివేసినవి 5 కేసులున్నాయని వివరించారు.

# ధర్మపురి వార్త

## తోటల పెంపకంలో సేంద్రియ ఎరువులను వాడాలి

ధర్మపురి,ప్రభాతవార్త



రైతులు తోటల పెంపకంలో సేంద్రియ ఎరువులను వాడాలని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి శ్యాంప్రసాద్ అన్నారు. ధర్మపురి మండలంలోని దోనూరు,తుమ్మెనాల గ్రామాలలోని పండ్ల,కూరగాయల తోటలను బుధవారం ఆయన పరిశీలించారు. దోనూరు గ్రామానికి చెందిన రైతు బోరె రాజయ్య డ్రాగన్ ఫ్రూట్స్ తోట సాగు చేస్తుండగా రెండు తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు అందజేశారు. అలాగే తుమ్మెనాల కు చెందిన రైతు బంధ గంగారాం పందిరి పద్ధతిలో బీర తోటను సాగు చేస్తుండగా తోటను పరిశీలించి కూరగాయల సాగుకు సంబంధించి పలు అంశాలపై సూచనలు ఇచ్చారు. ఆయన వెంట ధర్మపురి ఉద్యానవన అధికారి అర్చన, ఉద్యానవన విస్తరణ అధికారులు వంశీకృష్ణ,సుమన తదితరులు ఉన్నారు.

## యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త



భరణి నక్షత్రం పర్వదినం సందర్భంగా ధర్మపురి లక్ష్మీ ృ నరసింహస్వామి ఆలయ అనుబంధ దేవా లయమైన యమధర్మరాజు ఆలయంలో అర్చకులు బుధవారం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి లక్ష్మీ ృ సూక్తం మన్య సూక్తంతో పూజలు నిర్వహించిన అనంతరం అభిషేకం, ఆయుష్య హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు యమధర్మరాజు ఆలయంతో పాటు లక్ష్మీ ృ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, పాలక మండలి సభ్యులు, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన నామినేషన్ల పర్వం

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా బుధవారం నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. మండల పరిధిలోని ఎని మిది క్లస్టర్ నామినేషన్ కేంద్రాలలో 39 మంది అభ్యర్థులు సర్పంచికి, 72 మంది అభ్యర్థులు వార్డ్ మెంబర్లకు నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తెలిపారు.

## సర్పంచ్,వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

ధర్మపురి,ప్రవతావార్త

ధర్మపురి మండలంలో సర్పంచ్,వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉండగా, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కోసం 8 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటిరోజు వివిధ గ్రామపంచాయతీలకు సంబంధించి సర్పంచ్ ఎన్నిక కోసం 31 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, 52 మంది అభ్యర్థులు వార్డు సభ్యులకు నామినేషన్లను దాఖలు చేశారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను స్వీకరించడం జరిగిందని ఇంచార్జ్ ఎంపీడీవో నరేష్ తెలిపారు.

## ఎక్స్‌ప్రెస్ బస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అడ్వాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్‌ప్రెస్ బస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు హుస్నాబాద్ నుండి హైదరాబాద్ కి ఎక్స్ ప్రెస్ బస్సు కు జెండా ఊపి ప్రారంభించి ,ప్లాస్టిక్ మేనేజ్మెంట్ వెహికిల్ ను ప్రారంభించి అనంతరం 70 మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ , సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# నాయకులారా బహుపరాక్

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. నామినేషన్ల పర్వం పూర్తి కావడంతో మండల వ్యాప్తంగా 17 గ్రామాలలో సర్పంచ్ పదవికి పోటాపోటీ నామినేషన్లు సమర్పించారు. మండలంలోని అన్ని గ్రామాలలో మొత్తంగా 85 మంది సర్పంచ్ అభ్యర్థులుగా, 275 మంది వార్డు సభ్యులుగా బరిలో నిలిచారు. మండలం నుండి గొండు గూడెం గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఏది ఏమైనా మండలంలో సర్పంచ్ పదవికి విపరీతమైన పోటీ నెలకొంది సుమారుగా ఒక్కొక్క గ్రామ పంచాయతీకి సర్పంచ్ పదవి కోసం నాలుగు నుండి ఐదుగురు సభ్యులు పోటీపడుతున్నారు.

### సర్పంచ్ పదవి అంటే ఎందుకంత వ్యామోహం..?

ఏది ఏమైనా మండల వ్యాప్తంగా చూసుకుంటే సర్పంచ్ పదవి పైన కొత్త నాయకులు పాతతరం నాయకులు, తాజా మాజీలు విపరీతమైన వ్యామోహం పెంచుకున్నారు. ఎలాగైనా గెలవాలని సర్పంచ్ సీటు కైవసం చేసుకోవాలని ప్రయత్నాలు మొదలుపెట్టారు. సర్పంచ్ పదవి కోసం ఎంతకైనా తెగించేందుకు ఎంత ఖర్చు అయినా చేసేందుకు నాయకులు పోటీదారులు సిద్ధపడుతున్నారు. ఈ పరిస్థితిని చూసిన ప్రజలు యువకులు అసలు ఈ సర్పంచ్ పదవి అంటే ఎందుకు ఇంత వ్యామోహం ఈ పదవి ద్వారా పొందే లాభం ఏంటిది అని చర్చించుకుంటున్నారు.

### సర్పంచ్ అంటే సంపాదించేవాడు కాదు.. సామాజిక సేవకుడు..

గ్రామాలలో ప్రథమ పౌరుడిగా ఉండే సభ్యుడు సర్పంచ్. చాలామంది సర్పంచ్ పదవి అంటే విపరీతమైన సంపాదించే పదవి అని ఆలోచనతో నామినేషన్లు వేసినట్టు చర్చించుకుంటున్నారు. అసలు సర్పంచ్ పదవి అంటే ఒక బిజినెస్ కాదు రాజకీయం ఒక వ్యాపారం కాదని చాలామంది తెలుసుకోలేకపోతున్నారని అనుభవం పొందిన వారు వాపోతున్నారు. సర్పంచ్ అంటే పదవిని అలంకరించి సంపాదించేవాడు కాదని ఆ విషయం అర్థం చేసుకోవాలని సర్పంచ్ అంటే గ్రామ ప్రజల సేవకుడు ప్రజల సమస్యలు తీర్చే గ్రామ ప్రథమ పౌరుడు అని విద్యావంతులు తెలుపుతున్నారు. కానీ ప్రస్తుత ఎన్నికలలో సర్పంచ్ గా గెలిస్తే చాలు ఐదు సంవత్సరాల్లో ఎంతైనా సంపాదించని అపోహతో పోటాపోటీ నామినేషన్లు వేసారని, అందుకే గెలవడానికి ఎంత ఖర్చైనా పెట్టాలని ఆలోచిస్తున్నారని ఇలా ఖర్చు పెట్టినవారు సర్పంచ్ పదవిని సామాజిక సేవ చేసే పదవిగా ఎలా ఆలోచిస్తారని యువత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సర్పంచ్ పదవి కోసం ఖర్చు చేసే నాయకులు , గ్రామ ప్రజలకు సామాజిక సేవ చేసే అవకాశం ఏమాత్రం లేదని ప్రజలు జాగ్రత్త పడాలని ఓటుకు నోటు ఇచ్చే నాయకుడు, కచ్చితంగా అంతకు రెట్టింపు సంపాదించాలని ఆలోచనలోనే ఉంటారని ఆ విషయం తెలుసుకోవాలని సూచిస్తున్నారు. పోట పోటి నామినేషన్లు వేసిన ఈ సర్పంచ్ దారులు లక్షలకు లక్షలు ఖర్చుపెట్టి సామాజిక సేవ చేస్తారా అది సాధ్యమవుతుందా అని ప్రజలు ఆలోచనలలో పడ్డారు.

### సర్పంచ్ పదవి పోటీ దారులారా జాగ్రత్త..!

ఖద్దరు చోక్కల వెనుక ఎన్నో కన్నీటి గాథలు ...గ్రామాలలో సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన సర్పంచ్ పోటీదారులారా జాగ్రత్త, గెలిస్తే లక్షల సంపాదించాలని ఆలోచన సరైనది కాదని సంపాదన ఏమో కానీ అప్పుల పాలు అవడం ఖాయమని అనుభవజ్ఞులు సూచిస్తున్నారు. గతంలో సర్పంచులు గా పనిచేసిన చాలామంది తాజా మాజీలు అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక విపరీతమైన అప్పులలో కూరుకుపోయి కుటుంబాలు రోడ్డు పాలయ్యాయని, మరి కొంతమంది దొరికినంత దోచుకొని గ్రామ అభివృద్ధి చేయకుండా స్వలాభం కోసం సొంతగా ఎదిగారని ఏది ఏమైనా సర్పంచ్ పదవి ద్వారా సంపాదించే వారి కంటే సర్వం కోల్పోయిన వారే ఎక్కువగా కనిపిస్తున్నారని తెలుపుతున్నారు.

### 5 ఏళ్ల పదవి కాలం ఆ తర్వాత జీవితం అయోమయం ..

గ్రామ సర్పంచ్ పదవి అంటే ఒక హోదా, గ్రామానికి నాయకుడు అది ఒక గౌరవానికి చిహ్నం, కానీ ఆ పదవి ఉండేది ఐదు సంవత్సరాల కాలం మాత్రమే ఆ ఐదు సంవత్సరాల పదవీకాలం కోసం అనవసరంగా ఎన్నికలలో అడ్డ దారులలో గెలవడం కోసం అనవసర కర్చ్ లు చేయవద్దని, నీతిగా నిజాయితీగా సామాజిక చేస్తామని ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటామని నిజాన్ని నిర్భయంగా తెలియజేసి గెలిచిన వారికి ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలుపుతున్నారు. ఐదేళ్ల పదవి కాలానికి ఆశపడి ఉన్న కాడికి అన్నీ అప్పులు చేసి పదవిపై కూర్చుంటే ఆ పదవి ఉండేది అయితే సంవత్సరాలని ఆ తర్వాత జీవితం అంత అయోమయం అని చేసిన అప్పులు తిప్పలపాలు చేస్తాయని నాయకులారా జాగ్రత్త అప్పులు చేసి అబద్ధ హామీలు ఇచ్చి ఓటుకు నోట్లు పంచి సర్పంచ్ పదవి అధిరోహిస్తే మంచి కంటే చెడు జరిగే అవకాశమే ఎక్కువగా ఉంది అని అనుభవజ్ఞుల ద్వారా తెలుస్తుంది. ప్రస్తుత కాలంలో చదువుకున్న యువత ప్రతి గ్రామంలో ఉంటున్నారు కాబట్టి సర్పంచ్ పదవిలో ఏ చిన్న తప్పు చేసిన ఏ గోల్ మల్ చేసిన నిధులు దుర్వినియోగం చేసిన లెక్కలు చూపకున్న ధైర్యంగా ప్రశ్నించడానికి చదువుకున్న యువకులు సిద్ధంగా ఉన్నారని సామాజిక మాధ్యమాలలో ప్రశ్నిస్తున్న యువత ద్వారా అర్థమవుతుంది. కావున ఐదేళ్ల పదవీకాలం కోసం ఆత్రుత పడి అడ్డదారుల్లో పదవి పొంది అక్రమ సంపాదన చేయొచ్చని ఆలోచన మానుకోవాలని యువత సందేశం ఇస్తున్నారు.

### ఓటుకు నోటు తీసుకోవద్దు. ఓటును అమ్ముకోవద్దు

ఎంత చేసిన గ్రామాలలో ఓటర్లదే తుది నిర్ణయం. సర్పంచ్ పోటీదారుల నుండి ఓటుకు నోటు ఆశిస్తే భవిష్యత్తులో ఓటర్ల గతి అదో గతి అని నోట్లు పంచిన నాయకుడు దోచుకోవడానికి ప్రాముఖ్యత ఇస్తాడు కానీ సేవ చేయడానికి ఇవ్వడని యువకులు తెలుపుతున్నారు. ఓటర్లందరూ మేలుకోవాలని ఎటువంటి తాయిలాలకు ఆశపడకుండా మద్యానికి బహుమతులకు తల్లొగ్గకుండా ధైర్యంగా నిజాయితీగా ఇంటికి మీ వీధికి ఓటు కోసం వచ్చే సర్పంచ్ అభ్యర్థులు వార్డు మెంబర్లను నిలదీయాలని, తమ గ్రామానికి అవసరమైన సౌకర్యాల గురించి అడగాలని , సమస్యలు తెలపాలని ప్రజలు తమకు అవసరమైన సౌకర్యాలను కలించుకోవాలే తప్ప నాయకులనుండి మరి ఏమి ఆశించకూడదని ఓటర్లు అనుభవంతో మాట్లాడుతున్నారు.

## నామినేషన్ల స్వీకరణ పకడ్బంధీగా నిర్వహించాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

పెగడపల్లి/గొల్లపల్లి, ప్రభాతవార్త:



నామినేషన్ల స్వీకరణ పకడ్బందీగా నిర్వహించాలని, కేంద్రాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. పెగడపెల్లి మండలం లోని నంచర్ల, గొల్లపల్లి మండల కేంద్రం తో పాటు, గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూరు, తిరుమలాపూర్, గ్రామంలో నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ బుధవారం సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రా లలో అవసరమైన మేర సదుపాయాలు ఉన్నాయా అని పరిశీలించారు. మూడవ విడత నామినేషన్లు డిసెంబర్ 3 నుంచి డిసెంబర్ 5 వరకు మూడు రోజులపాటు స్వీకరిస్తారని తెలిపారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగు విధంగా ఏర్పాట్లు మరియు అధికారులందరు సమన్వయం చేసుకోవాలని సూచించారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్లు తిరస్కరణకు గురవుతాయని, అందుకని అభ్యర్థులు ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి, పెగడపెల్లి, గొల్లపల్లి తాహసిల్దార్ ఆనంద్ కుమార్, ఎండి మజీద్, పెగడపెల్లి, గొల్లపల్లి ఎంపీడీవోలు ప్రేమ్ సాగర్, నీలగిరి రవీందర్ రావు, గొల్లపల్లి ఎంపివో ప్రదీప్, ఆర్ ఐ జీవన్, పంచాయతీ కార్యదర్శులు రాజిరెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలు తీర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రభుత్వ ఆసుపత్రిని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను**

**సందర్శించిన ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**

మెట్ పల్లి, ప్రభాతవార్త:





నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ల అసంపూర్తి నిర్మాణాలు పూర్తి చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సేవలో విఫలం అయిందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణాలు మొదలుపెట్టిన మెటుపల్లి సామాజిక ఆసుపత్రి భవన నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయాలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వం సంబరాలు చేసుకుంటున్నారు కానీ, ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన కష్టాలు మాత్రం ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మెట్పల్లి – కోరుట్ల ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, కేసీఆర్ ప్రభుత్వంలో 90!! పూర్తయిన ప్రభుత్వ ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, స్కూల్స్, రోడ్లు నేటికీ అర్థాంతరంగా ఆగిపోయాయయని ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల లేమితో నిలిచి పోయిన పనుల గూర్చి అసెంబ్లీలో ఎన్నిసార్లు ప్రస్తావించినా..ఫలితం లేకపోయిందని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న మెట్ పల్లి ప్రభుత్వాసుపత్రి తీవ్రంగా పాడైపోయి ప్రజలు అవస్థలు పడుతున్నారని, శ్రద్ధ తీసుకునే వారు కరువయ్యారని, పాత భవనం పెచ్చులు ఊడిపోతున్నాయని పేర్కొన్నారు. దయచేసి రెండు చేతులు జోడించి వేడుకుంటున్నాను..మా నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కనీస వసతులు వెంటనే కల్పించండని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే సంజయ్ వేడుకున్నారు. ఆసుపత్రిలో ఎక్విప్మెంట్లు, పెయింటింగ్, స్టాఫ్ అన్ని పెండింగ్ లో ఉన్నాయను, ఇవి తక్షణమే పూర్తి చేసి ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని, అవసరమైతే ఈ హాస్పిటల్‌కు మీ పేర్లు పెట్టుకోండి..కానీ హాస్పిటల్ పనులు త్వరగా పూర్తవ్వాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడండి అని తెలిపారు. కొత్త పథకాలు ప్రకటించకపోయినా పర్లేదు..కానీ కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులను అయినా పూర్తి చేయండన్నారు. కొత్తగా రోడ్లు లేవు, డ్రైనేజీలు దారుణంగా ఉన్నాయి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు అర్థాంతరంగా ఆగిపో యాయి. స్కూల్స్, హాస్పిటల్ పరిస్థితి రోజు రోజుకీ దిగజారుతోందని, ఇంత దుస్థితి ఉన్నప్పటికీ మీరు కొత్తగా ఏ ఐ సిటీ – 4 వ సిటీ నిర్మిస్తామని చెబుతున్నారని విమర్శించారు. ముందు ఉన్న పట్టణాలు కాపాడండి..తర్వాత కొత్త కలలు కనండి అని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, మాజీ ఎంపిపి మారు సాయిరెడ్డి, నాయకులు బంగారుకాళ్ల కిషోర్, ఎనగందుల శ్రీనివాస్ గౌడ్, మొరపు తేజ, వొజ్జెల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## అక్రమ నిర్మాణాలపై నివేదిక సమర్పించాలని

## ఆర్డిఓకు లేఖ రాసిన అదనపు కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ యావర్ రోడ్ గా పిలువపడే నేషనల్ హైవే పై భవన నిర్మాణ అనుమతులకు భిన్నంగా నిర్మించిన అక్రమ నిర్మాణాల తొలగించాలని మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి 2025 నవంబర్ 24అర్జీ అర్జీ సమర్పించగా ఇట్టి విషయాన్ని విచారణ చేసి నివేదిక సమర్పించాలని జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ కు మున్సిపల్ కమిషనర్ స్పందనకు అదనపు కలెక్టర్ రాజా గౌడ్ లేఖ రాశారు. ట్రాఫిక్ సమస్యల నివారణకు పరిష్కారం చూపగలుగుతామని అక్రమ అనుమతులతో, చేపట్టిన నిర్మాణాలను గుర్తించి నియమ నిబంధలను అనుసరించి సమగ్రమైన విచారణ చేసి తగు చర్య తీసుకొని నివేదికను సమర్పించాలని అదనప కలెక్టర్ రాజా గౌడు జగిత్యాల ఆర్డీవోకు మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు.

## కొత్తపల్లిలో సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక...

### -- గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

### -- పుల్లూరి రవీందర్ రావు...

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులు చేసుకున్న నామినేషన్ల పర్వం నవంబర్ 29వ తేదీన ముగిసింది. కాగా 30 నవంబర్ నుండి ఉపసంహరణలు ప్రారంభమై డిసెంబర్ 3 బుధవారం మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల



ఉపసంహరణ ముగిసింది. ఈ సందర్భంగా కమలాపూర్ మండలంలో కొత్తపల్లి గ్రామంలో నామినేషన్ల ఉపసంహరణలో సర్పంచులు, వార్డు సభ్యులుగా నామినేషన్లు చేసుకున్న వారు ఉపసంహరణ చేసుకున్న అనంతరం, కొత్తపల్లిలో సర్పంచ్ ఏకగ్రీవం అయినట్టు ఎంపీడీవో బాబు వెల్లడించారు. సర్పంచ్ గా పుల్లూరి రవీందర్ రావు స్వతంత్ర అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 8 మంది వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తులందరూ ఏకగ్రీవమై రిటైర్డ్ డాక్టర్ అయినటువంటి పుల్లూరి రవీందర్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనితో గ్రామ పాలకవర్గం పర్వం కొత్తపల్లిలో ముగిసింది. పుల్లూరి రవీందర్ రావు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారని, గ్రామ ప్రజలకు సేవ చేస్తారని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన పుల్లూరి రవీందర్ రావు గ్రామ ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నారని, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పుల్లూరి రవీందర్ రావును హృదయపూర్వకంగా అభినందించారు.

## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన అబ్జర్వర్స్

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ కేంద్రాలైనా



వల్భాపూర్, వీణవంక లను బుధవారం ఎన్నికల అబ్జర్వర్ వెంకటేశ్వర్లు, ఎక్స్ పెండేచర్ అబ్జర్వర్ శ్రీనివాస్ లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఎన్నికల కమిషనర్ ఆదేశానుసారం నిబంధనలు తప్పక పాటించాలని, ఇదిలా ఉండగా నామినేషన్ వేసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుండా చూడాలని వారు ఆదేశించారు. వారి వెంట మండల అభివృద్ధి అధికారి మెరుగు శ్రీధర్ తో పాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం..

మానకొండూర్, ప్రభాతవార్త : మండలంలోని భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచం దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాహ సిల్దార్ విజయ్ కుమార్, సీఐ సంజీవ్, ఏం ఈ ఓ మధుసూధన చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథిగా చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. పిల్లలు చేపట్టిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు ప్రధానోపాధ్యాయులు, పొన్నం జ్యోతి, జీవన్ రెడ్డి, ఉమారాణి, రాంప్రసాద్, లఖన్ బాబు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ప్రారంభమైన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ లు

### -- నామినేషన్ కేంద్రాలను సందర్శించిన ఏసిపి

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కేంద్రంతో పాటు మరికొన్ని కేంద్రాలలో సర్పంచ్, వార్డ్ సభ్యుల నామినేషన్ లు వేసేందుకు ఏర్పాటు చేసిన కేంద్రాలను బుధవారం హుజురాబాద్ ఏసిపి మాధవి సందర్శించి, వాహనాల పార్కింగ్ వంద మీటర్ల దూరములో ఉండాలని, ఎన్నిక నిబంధనలు పాటించాలని ఆమె సూచించారు. కాగా వీణవంక మండలంలో మూడవ దశ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మొదటి రోజు 26 గ్రామాల నుండి సర్పంచులకు 25,



వార్డు సభ్యులకు 44 నామినేషన్లు నమోదైనట్లు బుధవారం ఎంపిడిఓ మెరుగు శ్రీధర్ తెలిపారు. గ్రామాల వారిగా చల్లూరు నుండి సర్పంచుకు 3గురు, వార్డ్ సభ్యులకు 7గురు, ఎలబాక నుండి సర్పంచ్ కి ఒకరు, సభ్యులు నలుగురు, మామిడాలపల్లి నుండి సర్పంచ్ కు ఇద్దరు, సభ్యులు



12 మంది, బొంతుపల్లి నుండి సర్పంచ్ కు ఒకరు, కొండపాక నుండి సర్పంచ్ కు ఒకరు, సభ్యులు ముగ్గురు హిమ్మత్ నగర్ నుండి మాజీ ఎంపిటీసీ, సర్పంచ్ గెల్లు మల్లయ్య తో పాటు మరో వ్యక్తి నామినేషన్ వేశారు. శ్రీరాముల పేట నుండి సర్పంచ్ కు ఒకరు మల్లారెడ్డి పల్లి నుండి సర్పంచ్ ముగ్గురు, వార్డ్ సభ్యులకు 4 గురు, మల్లన్న పల్లి నుండి వార్డ్ సభ్యులకు ఇద్దరు, బ్రాహ్మణ పల్లి నుండి ఒకరు, నర్సింగాపూర్ నుండి సర్పంచ్ కు ఒకరు, కనపర్తి నుండి సర్పంచ్ కు ఒకరు, సభ్యుడుకు ఒకరు, బేతిగల్ నుండి సర్పంచ్ కు ఇద్దరు, వల్భాపూర్ నుండి ఒక్కరు, వీణవంక నుండి సర్పంచ్ కు ఒకరు, వార్డ్ సభ్యులకు ఇద్దరు, రామకృష్ణాపూర్ నుండి సర్పంచ్ కు నలుగురు, వార్డ్ సభ్యులకు ఒకరు, లస్మక్కపల్లి నుండి సర్పంచ్ కు ఒకరు, వార్డ్ సభ్యులకు ఐదుగురు నామినేషన్లు వేసినట్లు ఎంపిడిఓ తెలిపారు

## దివ్యాంగుల ఊరేగింపు

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సుద్దాల శోభారాణి, స్కూల్ కాంప్లెక్ ప్రధానోపాధ్యాయుడు పులి అశోక్ రెడ్డి, ఉపాధ్యాయుడు నాగిరెడ్డి, రాజ్ కుమార్, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.




## ముందస్తు అరెస్టులు సరికాదు

చిగురుమామిడి, ప్రభాత వార్త: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం హుస్నాబాద్ పర్యటనకు వస్తున్న సందర్భంగా, పోలీసులు ప్రతిపక్ష నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ఆయా పార్టీల నాయకులు అసహనం వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య మాట్లాడుతూ పోలీసులు కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా మారి ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టు చేయడం పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా విఫలమయ్యారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదన్నారు. అరెస్ట్ అయిన మామిడి అంజయ్య, ముదిమాణిక్యం మాజీ సర్పంచ్ జక్కుల రవీందర్, బిజెపి నాయకులు పైడిపల్లి శ్రీనివాస్, రామోజు రాజకుమార్ తదితరులు ఉన్నారు.

## న్యాయవాదులు సమాజానికి మార్గదర్శకంగా ఉండాలి

కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త: న్యాయవాదులు మేధావి వర్గం అని వారు సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శివకుమార్ తెలిపారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు



ఆవరణలో బుధవారం నిర్వహించిన న్యాయవాదుల దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. న్యాయవాది అనేవారు అన్నింటిపై అవగాహన కలిగి ఉంటారని, న్యాయవాద వృత్తిలో తన క్లైంట్లకు న్యాయం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మొదటి అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ కాసుగంటి లక్ష్మణ్ కుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ లు మాట్లాడారు. అనంతరం న్యాయవాదుల దినోత్సవంకి సంబంధించి నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన న్యాయవాదులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, సీనియర్, జూనియర్, మహిళా న్యావాదులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్ గ్రామంలో 10 వార్డులు ఏకగ్రీవం..

మానకొండూర్,ప్రభాతవార్త : మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో 10 వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బుధవారం తెలిపారు. లక్ష్మీపూర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగా ఉప్పు శారద, చక్క శ్రీనివాస్, రాపాక ప్రవీణ్, కొట్టె జోష్న, రాపాక మధుకర్, నగునూరి సంపత్, కొమ్మ గల్ల కవిత, పాదం సందీప్, వీర్ల కోటేశ్వర్, తొంటి కోమలత వార్డు సభ్యులుగా నామినేషన్ వేశారు. 10 వార్డు సభ్యుల్లో ఒక్కో నామినేషన్ వేయడంతో పోటీకి ఎవరు లేనందున ఏకగ్రీవంగా 10 వార్డులు ఎన్నికైనట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ముగ్గురు నామినేషన్ వేశారు. ముగ్గురిలో ఇద్దరు అభ్యర్థులను బుజ్జగించే ప్రయత్నం గ్రామ పెద్దలు చేస్తున్నట్లు సమాచారం.

